లోపలి పేజీల్లో
మీలో ఎవరు? శాస్త్రవేత్త! 3లో
ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తు పట్టేస్తాయ్ 14లో


ఈనాడు
పెద్దపల్లి
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు


తెలంగాణ తల్లి వేషధారణలో బాలిక

ప్రభుత్వ పథకాలతో బంగారు తెలంగాణకు బాట

- శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- అలరించిన వివిధ శాఖల శకటాల ప్రదర్శనలు


జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న సుధాకర్‌రెడ్డి, ఇతర అధికారులు


మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

పెద్దపల్లి : రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ బంగారు తెలంగాణకు బాటలు వేస్తోందని రాష్ట్ర శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దకల్వలలోని పోలీసు కవాతు మైదానంలో అట్టహాసంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన జెండా ఎగురవేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీసీపీ విజేందర్‌రెడ్డి, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి, నగరపంచాయతీ ఛైర్మన్ రాజయ్యలతో కలిసి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం దేశానికి లభించిందని, ఆ త్యాగఫలాలను ఇప్పుడు అందరు అనుభవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యోద్యమాన్నే స్ఫూర్తిగా తీసుకుని ఆత్మగౌరవ భావజాలంతో తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యవైఖరితో ప్రాభవం కోల్పోయిన జిల్లాకు పున:వైభవం తీసుకొచ్చేలా పెద్దపల్లిని జిల్లాగా ప్రకటించడం హర్షనీయమన్నారు. గంటకి పైగా సుదీర్ఘంగా జిల్లా ప్రగతికి సంబంధించిన మాట్లాడిన ఆయన ఇంకా ఏమన్నారంటే...

ప్రాజెక్టులతో సస్యశ్యామలం

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో జిల్లాలోని మంథనిలో సుందిళ్ల బ్యారేజ్‌ను రూ. 1248.27 కోట్లతో, సుందిళ్ల పంప్‌హౌస్‌ను రూ.1737.56 కోట్లతో చేపట్టగా త్వరగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అన్నారం ఎత్తిపోతల పథకాన్ని రూ.1669.23 కోట్లతో నిర్మిస్తున్నాం. వచ్చే జూన్ 2018 సంవత్సరంలోగా పూర్తి చేసేలా ప్రణాళికలు కొనసాగుతున్నాయి. చెరువులను పునరుద్ధరించి గ్రామాలను సస్యశ్యామలం చేసే మిషన్ కాకతీయ పనులు పురోగతిలో ఉన్నాయి. మొదటి దశలో 116 చెరువులకు రూ. 50.5 కోట్లతో నిర్మాణం చేపట్టగా 113 చెరువు పనులు పూర్తయి మిగిలినవి తుదిదశకు చేరుకున్నాయి. రెండో దశలో 235 చెరువులకు రూ.78.91 కోట్లతో టెండర్ల ప్రక్రియ చేపట్టగా 97 పనులు మిగతా 2లో..


ఖనిలో సంప్రదాయ నృత్యం


గోదావరిఖనిలో అలరించిన జానపదం



మూడు రంగుల దుస్తుల్లో విద్యార్థినుల బృంద నృత్యం

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- యువతలో మార్పునకు 'ఆపరేషన్ పరివర్త': సీపీ దుగ్గల్


పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ దుగ్గల్

గోదావరిఖని, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసులు పని చేస్తున్నారని రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం పోలీసు కమిషనరేట్, ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జనమైత్రి, పోలీసు మిత్ర కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే నిఘా నేత్రం, ర్యాడిప్‌క్యాప్, హాక్‌ఐ యాప్‌ల ద్వారా ప్రజలకు పోలీసు సేవలను విస్తృతం చేశామన్నారు. ఆపరేషన్ పరివర్తన ద్వారా యువకుల్లో మార్పు తీసుకురావటానికి అనేక మిగతా 2లో..

మురిసిన మువ్వన్నెల జెండా

● అలరించిన శకటాల ప్రదర్శన ● ఆకట్టుకున్న చిన్నారుల నృత్యప్రదర్శనలు

పెద్దపల్లి, పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దకల్వలలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన శకటాల ప్రదర్శనలు అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికుల్ని ఎంతో అలరించాయి. కార్యక్రమ అతిథులు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలైన బాలసాని సయ్యమ్మ, కె.శేషగిరిరావు, మైకల లక్ష్మయ్య, కె.సీతారాంలను సన్మానించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చైతన్య జ్యోతి మహిళా సమాఖ్యకు రూ.16 కోట్ల బ్యాంకు లింకేజీ రుణం, జిల్లా వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో రూ.10 వేలు విలువ చేసే వీల్‌చైర్‌ను బంటు రాజుకు, రెండు సెమీ లాప్‌ట్యాప్‌లను అంధులకు ముఖ్య అతిథి చేతులమీదుగా అందజేశారు. అనంతరం మెప్మా వారిచే 19 మహిళా సంఘాలకు రూ.1.10 లక్షల రుణం చెక్కును అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విధినిర్వహణలో ప్రతిభ కనబరిచి, ఉత్తమ సేవలందించిన జిల్లాస్థాయి ఉన్నతాధికారులు, వివిధ శాఖల సిబ్బందికి ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా టి.నర్సయ్య వ్యవహరించారు. అంతకుముందు ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి పరేడ్ గ్రౌండ్‌కు హాజరయ్యే ముందు పెద్దపల్లి కేంద్రంలో అయ్యప్పస్వామి ఆలయం ముందున్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శనలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా ఉన్నత శాఖాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శనలు వీక్షకులకు విజ్ఞానాన్ని పెంపొందించాయి. మొదట హరితహార కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తు అటవీ శాఖ శకటం బయల్దేరింది. గొర్రెల పథకాన్ని వివరిస్తు పశుసంవర్ధకశాఖ ఏర్పాటు చేసిన శకటం, తాగునీటి ప్రాముఖ్యతను వివరిస్తు ఆర్‌డబ్ల్యూఎస్ శకటాలు బయల్దేరాయి. భూగర్భగనుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున మేళతాళాలతో, డప్పుచప్పుళ్లతో సందడి చేస్తు సాండ్‌ట్యాక్సీ విధానం గురించి తెలియజేశారు. బేటిబచావో-బేటిపడావో నినాదాలతో జిల్లా శిశు, స్త్రీ సంక్షేమ శాఖ అధికారిణులు సిబ్బందితో కలిసి నడుస్తూ ప్రచారం చేశారు. రామగుండం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)వారు నిర్వహించిన కోలాటాల ప్రదర్శన అదుర్స్ అనిపించింది. అమ్మకు ఆత్మీయతతో- బిడ్డకు ప్రేమతో అంటూ ప్రచారం చేస్తు జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్‌కిట్, గర్భిణులకు కల్పిస్తున్న సౌకర్యాలపై నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆహుతులను ఆలోచింపజేసింది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్న తెలంగాణ ఎస్టీపీపీ ప్రాజెక్టుతో పాటు సోలార్ ప్లాంట్లు, స్వచ్ఛవిద్యాలయ కార్యక్రమాలపై నిర్వహించిన ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. వర్షానికి మైదానం బురదమయం కావడంలో వ్యవసాయశాఖకు సంబంధించిన శకటం మొరాయించినా చివర్లో మైదానంలో ప్రదర్శించారు.

దేశభక్తిని చాటిచెప్పిన చిన్నారుల నృత్యాలు

చిన్నారులు తమ చిట్టిచేతులతో..లేతపాదాలతో చేసిన నృత్యాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ప్రారంభంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో 'దేశం మనదే- తేజం మనదే' అంటూ చేసిన బృంద నృత్యం, ముత్తారం కస్తూర్బా విద్యాలయ వారు చేసిన 'ఇండియా..ఇండియా', పెద్దపల్లి జడ్పీహెచ్‌ఎస్ ప్రదర్శించిన 'వందేమాతరం', అంతర్గాం ముర్మూర్ పాఠశాల విద్యార్థులు చేసిన 'అమ్మా..తెలంగాణమా', ట్రినిటి పెద్దపల్లి వారు ప్రదర్శించిన 'మాతుఝే-సలాం', బతుకమ్మ, పెద్దపల్లి సెయింట్‌ఆన్స్ వారు ప్రదర్శించిన 'సునో జోర్‌సే దునియావాలే', కుక్కలగూడురు జడ్పీహెచ్‌ఎస్ వారు నిర్వహించిన 'హరితహారమా' అంటు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు హుషారుతెప్పించాయి. మహిళల విభాగంలో ధూళికట్ట రేణుక ఎల్లమ్మ బృందం ప్రదర్శించిన కోలాటం, రామగుండం మెప్మా బృందం వారు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ పథకాలతో బంగారు తెలంగాణకు బాట

(మొదటిపేజీ తరువాయి) పూర్తయ్యాయి. మూడో దశలో 104 చెరువులకు పునరుద్ధరణ పనులు చేపట్టే ప్రక్రియ కొనసాగుతోంది. ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిన మిషన్‌భగీరథ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 14 మండలాలు, 443 ఆవాస ప్రాంతాలకు రూ.190 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 831.18 కి.మీల పరిధిలో పైప్‌లైన్ల నిర్మాణం పూర్తి చేసి మిగిలిన 172.55 కి.మీల పరిధిలో నిర్మాణపు పనులు డిసెంబర్‌లోగా పూర్తి చేస్తాం.

రైతాంగానికి చేయూత

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ స్ఫూర్తితోనే చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించినట్లు తెలిపారు. జిల్లాలో వరి 3.83 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది. రైతులకు రుణమాఫీ కింద 77,281 మంది రైతులకు ఆఖరి విడతతో కలిపి మొత్తం రూ.365 కోట్ల రుణమాఫీ ప్రకటించాం. వ్యవసాయ యాంత్రీకరణ కింద రూ.కోటితో 16 పెద్ద, 11 చిన్న ట్రాక్టర్లను రైతులకు అందించాం. రూ.7 కోట్లతో ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు చేపట్టాం. జిల్లాలో వరి విత్తనోత్పత్తికి అనువైన పరిస్థితులుండటంతో వ్యవసాయశాఖ, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా విత్తనోత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసి జిల్లాను తెలంగాణ విత్తనభాండాగారంగా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. ఈ వర్షాకాలం పంటలకు ఖరీఫ్‌లో 42.55 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరంగా కాగా ఇప్పటికి 34.96 మెట్రిక్‌టన్నుల ఎరువులను నిల్వ ఉంచి, కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. ఈ వానాకాలం పంటకి 10499 క్వింటాళ్ల పత్తి విత్తనాలు రూ.990 కోట్ల రాయితీపై రైతులకు సరఫరా చేశాం. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు బీమాతో ధీమా కల్పించాం. రైతుల సమగ్ర సర్వే ద్వారా 1,01,725 మంది రైతుల వివరాలు సేకరించాం. రైతులకు సాగు సాయం కింద ఎకరానికి రూ.8 వేలు రెండు పంటలకు కలిపి అందించే పథకానికి ఏర్పాట్లు చేశాం. ఈ వివరాల ద్వారా రూ.15 లక్షలతో 47 రైతు వేదికల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి పనులు పూర్తి చేస్తున్నాం. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2016-17 సంవత్సరానికిగాను ప్రభుత్వం 154 కొనుగోలు కేంద్రాల ద్వారా 'ఏ గ్రేడ్' వరి ధాన్యానికి రూ.1510, సాధారణ రకం ధాన్యానికి రూ.1470లతో ప్రతి క్వింటాలుకు మద్దతు ధర కల్పిస్తూ రబీ సీజన్‌లో జిల్లాలో ఉన్న 40,378 రైతుల వద్ద నుంచి రూ. 382.27 కోట్ల విలువైన 2.53 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ఉద్యాన శాఖ ద్వారా బిందు, తుంపర సేద్య పరికరాలపై గత ఆర్థిక సంవత్సరంలో 536 హెక్టార్లకు రూ.4.5 కోట్ల రాయితీ ప్రకటించగా ఈ సంవత్సరం 1043 హెక్టార్లకు రూ.921.81 లక్షల ఆర్థిక లక్ష్యం నిర్దేశించాం. 68884 వ్యవసాయ పంపుసెట్లకు సంవత్సరానికి రూ.96.12 కోట్లతో ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నాం.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

పశు సంవర్ధకశాఖచే ప్రారంభించిన గొర్రెల యూనిట్ల పంపిణీ పథకానికి జిల్లావ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 10,556 మంది లబ్ధిదారులను ఎంపిక చేశాం. ఇప్పటివరకు వీరిలో రూ.5.71 కోట్ల వ్యయంతో 473 మందికి 9,933 గొర్రెలను పంపిణీ చేశాం. మత్స్యకారుల సంక్షేమం కోసం మత్స్య అభివృద్ధి పథకం ద్వారా 100 శాతం రాయితీతో 1.14 కోట్ల చేప పిల్లలను ఆయా జలశయాల్లో విడుదల చేస్తున్నాం. రూ.29.12 కోట్లతో మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాం. గర్భిణులుగా ఉన్న పేద మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు ఏర్పాటు చేసిన కేసీఆర్ కిట్ పథకంలో భాగంగా 785 కిట్స్‌లను పంపిణీ చేశాం. యువతకు ఉపాధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన టీఎస్‌ఐపాస్ పాలసీ ద్వారా జిల్లాలో రూ.925.34 కోట్ల పెట్టుబడితో 90 యూనిట్లకు అనుమతి ఇచ్చి వీటి ద్వారా 828 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నాం. బడుగు బలహీన వర్గాల ప్రజల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు పడకల గదుల ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో 3675 ఇళ్లు మంజూరవ్వగా 1107 గృహాలు మంజూరవ్వగా, 92 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 58,882 మంది కుటుంబాలకు రూ. 19.61 లక్షల పనిదినాలు కల్పించాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.35.14 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ నిధి ద్వారా 1076 స్వశక్తి సంఘాలకు రూ.8.24 కోట్ల రుణాలను పంపిణీ చేశాం. జిల్లాలో 83,351 మందికి రూ.8.75 కోట్ల ఆసరా పింఛన్లు మంజూరు చేస్తున్నాం. ఎస్సీ ఉప ప్రణాళిక ద్వారా 103 సభ్యులకు రూ.71.50 లక్షలు పంపిణీ చేశాం. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా రూ.16,311 లక్షలతో 1147 పనులు చేపట్టగా రూ. 9.9 కోట్లు ఖర్చు పెట్టి 678 పనులు పూర్తయ్యాయి.

స్వచ్ఛ పెద్దపల్లికి శ్రీకారం

స్వచ్ఛపెద్దపల్లిలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 36,640 వ్యక్తిగత మరుగుదొడ్లు రూ.4.4 కోట్ల అంచనాతో మంజూరై 15 వేల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యాయి. ఇంకో 5,101 నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో 80 శాతం ఇంకుడుగుంతలు నిర్మాణం పూర్తయ్యాయి. హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు 40 లక్షల మొక్కలు నాటి పరిరక్షిస్తున్నాం. పట్టణాభివృద్ధి శాఖ నుంచి 8 గ్రామాలతో మున్సిపాలిటిగా మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. జిల్లాలో ఆరు జంక్షన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి 12 గ్రామాలతో అనుసంధానం చేసి 30 కి.మీల మేర రింగ్‌రోడ్డు ప్రతిపాదనలు కూడా తుదిదశలో ఉన్నాం. రామగుండం నగర అభివృద్ధి కోసం రూ.100 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కృషియల్ బ్యాలెన్స్ ఫండ్‌లో భాగంగా ఇప్పటి వరకు రూ. 2.6 కోట్లు ఖర్చు చేశాం. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో జిల్లాకు రూ.5.5 కోట్ల నిధులు మంజూరు చేశాం' అని పేర్కొన్నారు.

ప్రశంసపత్రాలు అందుకున్నది వీరే..!

పెద్దపల్లి, పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పలు శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసపత్రాలు పంపిణీ చేశారు.

రెవెన్యూలో: పద్మయ్య (ఆర్డీవో, మంథని), నాగార్జున (కలెక్టరేట్ ఏవో) (వరంధన్, డీఏవో) ప్రకాశ్ (సూపరింటిండెంట్), సురేందర్(సీసీ, కలెక్టర్), రమేశ్ (నయబ్‌తహసీల్దార్, కమాన్‌పూర్), ప్రవీణ్‌కుమార్(నయబ్ తహసీల్దార్, కలెక్టరేట్), శ్రీనివాస్ (నయబ్ తహసీల్దార్, కలెక్టరేట్), షఫీ అహ్మద్(సీసీ టూ కలెక్టర్), ఆకాశ్ వర్మ (సీసీ, ఆర్డీవో), మల్లేశం (అటెండర్), తిరుపతి, రాంచందర్, రత్నాబాయి, మహ్మద్‌షరీఫ్, శ్యాంకుమార్, సారయ్య (సిబ్బంది, కలెక్టరేట్)

పోలీస్‌శాఖ

ఉపేందర్‌రావు(ఎస్సై, మంథని), జగదీశ్ (ఎస్సై, పెద్దపల్లి), సంజీవ్(టాస్క్‌ఫోర్స్, పెద్దపల్లి), రాములు(ఎస్సై, రామగుండం), పోచయ్య (ఏఎస్సై, పెద్దపల్లి), రాజయ్య(హెచ్‌సీ, బసంత్‌నగర్), గణేష్(ఏఆర్‌పీసీ, రామగుండం), భూమయ్య(పీసీ, పెద్దపల్లి), సూర్యనారాయణ(ఏఆర్‌పీసీ, రామగుండం), రాజయ్య (మంథని, హెచ్‌జీ), సంజీవ్(పీసీ, ముత్తారం), రాజేందర్(పీసీ, కమాన్‌పూర్), సాంబరెడ్డి(ఏఆర్‌హెచ్‌సీ, రామగుండం), అశోక్‌కుమార్, విజయ్‌కుమార్(హెచ్‌సీ, ఇంటలిజెన్స్)

భూగర్భగనుల శాఖ

అనిత (రాయల్టీ ఇన్స్‌పెక్టర్), శ్రీనివాస్(అకౌంటెంట్, నరేశ్, నోడల్ ఆఫీసర్, స్యాండ్ మేనేజ్‌మెంట్)

మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ : చంద్రయ్య(సీనియర్ సహాయకులు), వాణిజ్య పన్నుల శాఖ: మాదయ్య (డీసీడీవో, పెద్దపల్లి)

ముఖ్యప్రణాళిక కార్యాలయం: తిరుపతి (ఉప గణాంకాధికారి, పెద్దపల్లి), స్వప్న (మండల గణాంకాధికారి, ధర్మారం)

పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ విభాగం: ఉపేందర్‌రెడ్డి (జూనియర్ సహాయకులు, పెద్దపల్లి), సమ్మిరెడ్డి (ఏఈ, ఓదెల)

జిల్లా సహకార సంఘం: రామకృష్ణ (అసిస్టెంట్ రిజిస్టర్, ఆడిట్ ఆఫీసర్,పెద్దపల్లి), ఎండి. ఇమ్రాన్‌మహమొద్దీన్(జూనియర్ సహాయకులు), నర్సింగరావు (ఛైర్మన్, నందిమేడారం), అనంతరెడ్డి (ఛైర్మన్, మంథని)

గ్రామీణ నీటి సరఫరా విభాగం

రవీంద్రచారి(అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్, పెద్దపల్లి), సత్యనారాయణ(టైపిస్టు), విలాస్(జేటీవో)

విద్యాశాఖ: సువర్ణ(జూ.అసిస్టెంట్, పెద్దపల్లి), ఉద్యావన శాఖ: మహేశ్ (మండల ఉద్యావన అధికారి)

పౌరసంబంధాలశాఖ : శ్రీకర్ (టెక్నికల్ సబార్డినేట్)

అటవీశాఖ : షౌకత్‌అలీ (రేంజర్, మంథని), రాఘవేందర్‌రావు (రేంజర్, పెద్దపల్లి)

అగ్నిమాపక శాఖ: నర్సయ్య (లీడింగ్ ఫైర్‌మెన్, గోదావరిఖని)

పశుసంవర్ధక శాఖ : కల్యాణి(వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పెద్దపల్లి), ఉమ(జూనియర్ వెటర్నరీ ఆఫీసర్), రూప(జూ.వెటర్నరీ ఆఫీసర్), శ్రీనివాస్(సి.అసిస్టెంట్)

మత్స్యశాఖ : సంపత్(మత్స్యకారుడు, పెద్దపల్లి)

ఎస్సీ కార్పొరేషన్: భూపతి (సిబ్బంది), పెద్దులు (హాస్టల్ సంక్షేమ అధికారి, కాల్వశ్రీరాంపూర్)

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ: అనిల్ కుమార్(డీఆర్పీ, నెట్‌వర్క్ ఇంజనీరింగ్), గట్టయ్య (సాంకేతిక సహాయకుడు), సెర్ప్ విభాగం: రవికుమార్ (ప్రాంతీయ సమన్వయకర్త), అంజయ్య (కంప్యూటర్ ఆపరేటర్), రాజు(సీసీ), నర్సమ్మ(ఏబీఎం)

వైద్యఆరోగ్య శాఖ

బిక్షపతి(డీఎంహెచ్‌వో), కృపాబాయి (హోమియో, ఆరెంద), శ్రీవాణి(మెడికల్ అధికారి, ఆరెంద), 104,108 వాహనాలు, బాలరాజు, సంపత్, మామిడి సంపత్(సిబ్బంది), పెద్దపల్లి వైద్యవిధాన పరిషత్తు: డాక్టర్ రవీందర్ (అసిస్టెంట్ సర్జన్), ఎం.సామంత్‌రావు(జూ.అసిస్టెంట్),

ఏరియా ఆసుపత్రి: మానస(ఫార్మాసిస్టు),రాఘవచారి(రేడియో గ్రాఫర్), విజయలక్ష్మీ, శోభ (స్టాఫ్‌నర్సులు, గోదావరి ఖని)

కోశాగార శాఖ: శ్రీనివాస్(సీ.అకౌంటెంట్), రమేశ్(సిబ్బంది), పంచాయతీ రాజ్ :శంకరయ్య (పందిళ్ల సర్పంచ్), సయ్యద్ మోబీనొద్దిన్(జూ.అసిస్టెంట్)

జిల్లా సంక్షేమ శాఖ: శాంతకుమారి (ప్రొటెక్షన్ అధికారి)

వ్యవసాయశాఖ: సంపత్(ఏఈవో, అంతర్గాం), సతీష్(ఏఈవో, జూలపల్లి), రమేశ్ (ఏఈవో, ఎలిగేడు), రమేశ్(ఏఈవో, జూలపల్లి), ఎండి. అఫ్రజ్(ఏఈవో, పాలకుర్తి), శ్రీకాంత్(ఏఈవో, ముత్తారం)

ఎస్సారెస్పీ: రాధాకృష్ణ, సతీష్ (ఈఈ, పెద్దపల్లి), విష్ణుప్రసాద్ (ఈఈ, కాళేశ్వరం ప్రాజెక్టు),

మిషన్‌భగీరథ: మహ్మద్.అఖీలామ్(ఏఈ),

పరిశ్రమలశాఖ: రాములు(టైపిస్టు)

రామగుండం నగరపాలక సంస్థ: లక్ష్మీ, రాణి(స్వీపర్), అంజయ్య(డ్రైన్‌క్లీనర్), సురేందర్(లిఫ్టర్), రమాదేవి(అసిస్టెంట్ ఇంజనీర్), శ్రీనివాస్(శానిటరీ జవాన), శ్రీనివాస్(బిల్‌కలెక్టర్), ముషఫ్ అహ్మద్(సూపరింటెండెంట్)

మండల పరిషత్ కార్యాలయాలు: సత్తయ్య (ఈవోపీఆర్డీ), శ్రీధర్, కార్యదర్శి (బుధవారంపేట)ముత్తారం, ఉపేందర్, సీనియర్ సహాయకులు, మంథని, స్రవంతి, ఆరెంద, కార్యదర్శి

మెప్మా: రజని (సమన్వయకర్త, పెద్దపల్లి), ఊర్మిళ (సీవో), అబ్కారీ శాఖ: సుస్మిత (ఎస్సై, పెద్దపల్లి), ర.భశాఖ: రాములు (డిప్యూటీ ఈఈ)

ఎన్పీడీసీఎల్: దస్తగిరి(లైన్‌మెన్), శ్రీనివాస్, వేణుగోపాల్(ఏఎల్‌ఎం)



శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

శాంతి కపోతాలను ఎగురవేస్తున్న సీపీ, ఇతర పోలీసు అధికారులు

(మొదటిపేజీ తరువాయి) కార్యక్రమాలు తీసుకున్నామని, పునర్జన్మ కార్యక్రమం ద్వారా రహదారులపై మతిస్థితిమితం కోల్పోయి తిరిగే వారికి పునరావాసం కల్పించామన్నారు. షీటీమ్ బృందాలను ఏర్పాటు చేసి మహిళలకు మరింత రక్షణ కల్పించామని ఉద్ఘాటించారు. రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో నేరాలను పూర్తిగా తగ్గించేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన శాంతి కపోతాలను ఎగురవేశారు. అనంతరం పోలీసులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ చెన్నయ్య, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు



గోదావరిఖని

రాజేష్ : లై
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక్ : ఫిదా
ఊర్వశీ : జయ జానకి నాయక

పెద్దపల్లి

శ్రీనివాస: జయ జానకీ నాయక
సంగీత: ఫిదా



మీలో ఎవరు..? శాస్త్రవేత్త!

● అంతరిక్షంలో అడుగుపెట్టాలనుకుంటున్నారా..? ● బాగా చదవండి.. ఎదగండి
● విద్యార్థులకు అవగాహన కల్పించిన ఇస్రో శాస్త్రవేత్తలు



అంతరిక్షం, ఇస్రో కార్యక్రమాల గురించి వివరిస్తున్న శాస్త్రవేత్తలు

న్యూస్‌టుడే, భగత్‌నగర్

'అంతరిక్షంలో అడుగు పెట్టాలనుకుంటున్నారా..? విశ్వాంతరాలను శోధించాలనుకుంటున్నారా..? ఐతే ఎందుకు ఆలస్యం.. బాగా చదవండి శాస్త్రవేత్తలుగా ఎదగండి' అంటూ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్‌ఆర్‌ఎస్‌సీ), ఇండియన్ స్పేస్ రిసర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) శాస్త్రవేత్తల బృందం విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఇదే సమయంలో 'నిత్యం టీవీలో వార్తలు చూస్తున్నారా అంటూ విద్యార్థులను ప్రశ్నించారు. వార్తల చివరలో వచ్చే వాతావరణ వివరాలు రాగానే ఛానెల్ మార్చేస్తున్నారా అంటూనే, తాము వాతావరణ వివరాలను అందించేందుకు చేస్తున్న కృషిని, పరిశోధనలను విద్యార్థులకు శాస్త్రీయంగా వివరించారు. నిత్య జీవితంలో ఇస్రో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేస్తున్న సేవలను ఒక్కొక్కటిగా వివరించారు. అంతరిక్ష పరిశోధన పితామహుడు విక్రం సారాబాయి జన్మదినోత్సవం ఆగస్టు 12ను పురస్కరించుకొని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకుంటున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం వారం రోజులుగా జాతీయ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ఎన్‌ఆర్‌ఎస్‌సీ, ఇస్రోలలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు బృందాలుగా విడిపోయి, పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అంతరిక్ష శాస్త్రంపై అవగాహన కల్పిస్తున్నారు. దీనికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్‌కుమార్ సహకరించటంతో, జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఇస్రో కార్యక్రమాలు, పరిశోధనల గురించి వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. దీనిపై న్యూస్‌టుడే అందిస్తున్న ప్రత్యేక కథనం..



విద్యార్థినిలతో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

మీలో ఎవరు..?

ఎన్‌ఆర్‌ఎస్‌సీ, ఇస్రో శాస్త్రవేత్తలు రమణి, డి. రమాదేవి, పి. మంజుశ్రీ, పి. శైలజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు ఒక్కో అంశాన్ని విద్యార్థులకు వివరిస్తూ, ప్రశ్నలను సంధించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాలు నిత్య జీవితంలో ఎన్నో సేవలు అందిస్తున్నాయని.. సెల్‌ఫోన్‌తో పాటు, ప్రభుత్వాలకు అటవీ విస్తీర్ణం, పంటల విస్తీర్ణం, వాటి దిగుబడి, పంట ఎదుగుదలను ఉపగ్రహాలు తీసే చిత్రాల ద్వారా విశ్లేషించి ప్రభుత్వానికి సమాచారం అందిస్తోందన్నారు. విపత్తులను ముందుగానే హెచ్చరిస్తుంటామని, దేశంలోని వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో పెడుతుంటామని వివరించారు. దీనికోసం ఎన్నో రంగాల్లో నిష్ణాతులైన నిపుణులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేస్తారన్నారు. ఎన్నో దేశాలు అంతరిక్షంలోకి అడుగుపెట్టాయని.. ఇస్రో మాత్రమే చంద్రునిపై నీటి జాడలున్నాయన్న విషయాన్ని కనిపెట్టిందన్నారు. మంగళ్‌యాన్ పేరిట అంగారక గ్రహం కక్ష్యలోకి ఉపగ్రహాన్ని తక్కువ ఖర్చుతో ప్రయోగించామని, రాబోయే రోజుల్లో మానవులను అంతరిక్షంలోకి పంపించాలనుకుంటోందని, దీనికి మీలో నుంచి ఎవరైనా సిద్ధంగా ఉన్నారా..? అంటూ విద్యార్థులను ప్రేరేపించారు.

అనాథలు, సాంఘిక సంక్షేమ విద్యాలయాల్లో బోధిస్తున్నాం..



- డాక్టర్ మంజుశ్రీ, శాస్త్రవేత్త

సైన్స్‌పై విద్యార్థులకు ఆసక్తి కలిగించేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టాం. 20 జట్లుగా విడిపోయి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కామారెడ్డి, వరంగల్‌లలో అనాథ పిల్లల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ విద్యాలయాల్లోని విద్యార్థులకు బోధిస్తున్నాం. అంతరిక్షం, సాంకేతిక ప్రయోగాలను వివరిస్తూ.. తద్వారా వారికి సైన్స్‌పై ఆసక్తి కలిగేలా ప్రోత్సహిస్తున్నాం.

ఇస్రోలో శిక్షణ



- డాక్టర్ రమణి, సైంటిస్ట్ కో-ఆర్డినేటర్

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం. ఇదే సమయంలో సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ సైతం మమ్మల్ని సంప్రదించడంతో ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రతి పాఠశాల స్థాయిలోని విద్యార్థికి సమాచారం వెళ్లేలా 'మన టీవీ'లో 2 గంటల పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. విద్యార్థుల్లో సైన్స్‌పై ఆకర్షణ పెరిగితే వారికి ఇస్రో సంస్థలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం.

కార్యక్రమం బాగుంది



- రాధ విద్యార్థిని

పైకి విసిరిన ప్రతి వస్తువు కింద పడుతుంది కానీ.. ఉపగ్రహాలు ఎందుకు పడవు అంటూ.. ప్రశ్నించానని, దీనికి శాస్త్రవేత్తలు గురుత్వాకర్షణ శక్తిని అధిగమించి అంతరిక్ష వాహనాలను, ఉపగ్రహాలను భూ వాతావరణంపైకి తీసుకుపోవటంతో కింద పడటం లేదని వివరించారు. ఇలా అంతరిక్షం గురించి నేరుగా వివరించడం ఎంతో బాగుంది.



ఏసీ ట్రాక్టర్



ఏసీ ప్రాంతం

ఏసీ ట్రాక్టర్లొచ్చాయ్..!

రాయితీతో ప్రభుత్వ పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే : మీరు చదివింది నిజమే.. ట్రాక్టర్లలోనూ ఏసీ ట్రాక్టర్లొచ్చాయ్. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ట్రాక్టర్లు, పరికరాలు, తదితర యంత్రాలను 50 శాతం రాయితీతో పంపిణీ చేయడం పరిపాటి.. కానీ ఈ సారి ఏసీ ట్రాక్టర్లను కూడా రాయితీతో ఇచ్చేందుకు ప్రభుత్వం సముఖత వ్యక్తం చేసింది. అందులో భాగంగా మంగళవార పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన శకటాల ప్రదర్శనలో ఏసీ ట్రాక్టర్‌ను ప్రదర్శించారు. అందుబాటులో ఉన్న ఆయా కంపెనీల ఏసీ ట్రాక్టర్లను రాయితీతో అందిస్తామని వ్యవసాయ అధికారులు వెల్లడించారు. సదరు ట్రాక్టర్‌ను చూసేందుకు చూపరులు అమితాసక్తి చూపారు.

రాజన్న సన్నిధిలో కొనసాగిన భక్తుల రద్దీ



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం భక్తులరద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. గర్భగుడి ప్రవేశాలు రద్దు చేసి, లఘు దర్శనాలు కల్పించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు కోడె మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సోమేశ్వర ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రమూర్తి, అనంత పద్మనాభస్వామివారి ఆలయాల్లో పూజలు, అభిషేకాలు చేశారు.

'డిజిటల్ ఇండియా' వైపు ఎన్టీపీసీ పయనం

● రెండేళ్లలో కొత్త ప్రాజెక్టులో విద్యుదుత్పత్తి: ఈడీ దిలీప్‌కుమార్ దూబె

జ్యోతినగర్, న్యూస్‌టుడే: 'కేంద్ర ప్రభుత్వ సంకల్పం మేరకు ఎన్టీపీసీ డిజిటల్ ఇండియా వైపు పయనిస్తోంది. కాగితం రహిత లావాదేవీల దిశగా చర్యలు తీసుకుంటున్నాం.. కొత్తగా నిర్మాణం చేపట్టిన తెలంగాణ విద్యుత్తు పరిశ్రమ రెండేళ్లలో నిర్మాణ పనులు పూర్తి చేసుకోనుంది. . 2019 డిసెంబరు వరకు ఉత్పత్తి దశగా పనులు శరవేగంగా సాగుతున్నాయ'ని రామగుండం ఎన్టీపీసీ కార్యనిర్వాహక సంచాలకులు(ఈడీ) దిలీప్‌కుమార్ దూబె పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పీటీఎస్‌లోని మహాత్మాగాంధీ క్రీడా మైదానంలో మంగళవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం భద్రత దళాల కవాతును తిలకించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ కెడేట్ల మార్చ్‌ఫాస్ట్ తిలకించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కొత్త ప్రాజెక్టులో 800 మెగావాట్ల 1వ యూనిట్‌కు సంబంధించి ఇటీవలే చిమ్నీ పనులు ప్రారంభమయ్యాయని, ఈఎస్‌పీ, టర్బైన్-జనరేటర్ నిర్మాణ పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. పరిసర గ్రామాల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు వృత్తి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, పర్యావరణ రక్షణకు తమవంతుగా కృషి చేస్తున్నట్లు వివరించారు. సంస్థ ఇటీవల పవన విద్యుత్తు రంగంలోకి అడుగుపెట్టి 2 మెగావాట్ల ఉత్పత్తిని కూడా తీస్తున్నట్లు వివరించారు. పరిశ్రమలోని 500 మెగావాట్ల 7వ యూనిట్, 200 మెగావాట్ల 3వ యూనిట్లలో ఏర్పడిన అవరోధాలను తక్కువ సమయంలో గుర్తించి ఉత్పత్తి దశలోకి తీసుకువచ్చామన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమ రక్షణలో సీఐఎస్‌ఎఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలపై చేసిన బృంద నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ విజయకుమార్, సహాయ కమాండెంట్లు రమేష్‌సింగ్, శశాంక్‌శర్మ, ఎన్టీపీసీ జీఎంలు రవీంద్ర, ఎంఎన్. ప్రసాద్, బాబ్జీ, జైన్, ముఖ్య వైద్యాధికారి సశ్మితాడ్యాష్, అదనపు జీఎం ఎంఎస్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న ఈడీ దిలీప్‌కుమార్ దూబె



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈడీ

పెద్దపల్లి

అనభేరి జయంతి వేడుకలు

మొట్లపల్లి(కాల్వశ్రీరాంపూర్), న్యూస్‌టుడే: మొట్లపల్లిలో సాయిధ పోరాట యోధుడు అనబేరి ప్రభాకర్‌రావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి ముద్దసాని స్వరూప, ఉప సర్పంచి బెజ్జాల కృష్ణావేణి, మాజీ సర్పంచి తుల మనోహర్‌రావు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గంగారం(కాల్వశ్రీరాంపూర్): గంగారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస చివరి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. వెయ్యి ఎనిమిది తమలపాకులతో సహస్రనామార్చనలు, మహాభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్చకులు నిట్టూరి అంబరిశర్మ, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


పెద్దపల్లిలో జెండాకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


జెండాను ఎగురవేస్తున్న ఆర్డీవో అశోక్‌కుమార్


భాజపా జిల్లా అధ్యక్షుడు లింగయ్య


తెదేపా జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు

ఘనంగా జెండా పండుగ


గంగారంలో వేషధారణతో చిన్నారులు


ఎలిగేడు ప్రభుత్వ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం


జూలపల్లి: వ్యవసాయ మార్కెట్‌లో జెండాను ఎగురవేస్తున్న ఛైర్మన్


భూపతిపూర్‌లో జాతీయజెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పెద్దపల్లి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకలు పెద్దపల్లి నియోజకవర్గంలో కన్నుల పండుగగా జరిగాయి. పెద్దపల్లిలోని పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నగరపంచాయితీ కార్యాలయంలో ఛైర్మన్ ఎలువాక రాజయ్య జెండాను ఎగురవేశారు. కోర్టులో జూనియర్ సివిల్ జడ్జీ ఎం. రాజేందర్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అశోక్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ సింధుశర్మతోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్యలు ఆయా పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పట్టణంలో వివిధ యువజన సంఘాలకు చెందిన యువకులు జాతీయ పతాకాలను పట్టుకొని ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దపల్లిపట్టణం: పెద్దకల్వల గ్రామంలో సర్పంచి సలేంద్రశంకరమ్మ, రాగినేడులోని ఎస్సీ కాలనీలో నాయకులు జాతీయజెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. లక్ష్మణ్, సురేందర్‌రాజు, అంజయ్య, శరత్‌చంద్ర, చిరంజీవి పాల్గొన్నారు. హన్మంతునిపేటలో రాంపల్లి సర్పంచి మేకలకొంరమ్మ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఉపసర్పంచి తీగల సదయ్య, ఎంపీటీసీ పడాలచంద్రయ్య, మేకల లక్ష్మణ్, గన్నబోయిన మల్లేశం, తిరుతిరావు పాల్గొన్నారు. సబితంలో సర్పంచి చంద శంకర్ జెండాను ఆవిష్కరించగా కార్యక్రమంలో చుంచు పెద్దిరాజు, పులిపాకరాజు, నర్సయ్య, శంకర్, సతీశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిఫ్‌కోర్టులో జూనియర్ సివిల్‌జడ్జీ తిరుపతి జాతీయ జెండా ఎగురవేశారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పలు పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియషన్ అధ్యక్షులు ఆవుల లక్ష్మిరాజం, ఏజీపీ శ్రీనివాస్‌రావు, న్యాయవాదులు, లోక్ అదాలత్ సభ్యులు ఆనందరావు, పల్లా కిషన్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజిత జాతీయజెండా ఎగురవేశారు. స్థానిక ఠాణాలో వలయాధికారి రాములు, మండలాభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరి, ఎంపీడీవో వినోద్, ఎంపీటీసీలు, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో నర్సింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీలో అధ్యక్షురాలు తిప్పారపు కమల, వ్యవసాయ పరపతిలో అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్, పంచాయితీలో సర్పంచి అంతటి అన్నయ్యగౌడ్, అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు ఆరెపల్లి జితేందర్ జాతీయ జెండా ఎగుర వేశారు. సుల్తానాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, ఉపసర్పంచి శ్రీనివాస్, జెడ్పీటీసీ ఊట్ల రమ, మండల ఉపాధ్యక్షురాలు సునీత, నాయకులు బాలాజీరావు, ముత్యం రమేష్ పాల్గొన్నారు. నిగమ యంత్ర కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక, ప్రదర్శనలు చేపట్టారు. గర్రెపల్లిలోని ప్రాథమిక, గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాల, ఆదర్శ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపతిపూర్‌లో జ్యోతిరావుపూలే వసతిగృహ విద్యార్థులు 200 మీటర్ల జాతీయజెండాను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఓదెల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గట్టు రమాదేవి, తహసీల్దార్ జి.శ్రీనివాస్‌రావు, విద్యాధికారి బి.లింగయ్య, ఏవో నాగార్జున, ఎస్సారెస్పీ డీఈ నాగభూషణం, పీఏసీఎస్ ఛైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి దీప్తి, కేజీవీలో ఎస్‌వో మాధవి జెండాలు ఆవిష్కరించారు. పదిలో మండల టాపర్‌గా నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థి ఆర్.హర్షవర్ధన్‌కు పీయంపీ సతీష్ నగదు పారితోషికాన్ని అందించారు. కేజీవీబీ పాఠశాలలో నందయ్య, కొలనూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయిని ఊరగొండ విజయ విద్యార్థులకు నగదును ప్రోత్సాహకంగా అందించారు. ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ తీర్తాలకుమార్ ఆటల దుస్తుల కోసం విద్యార్థులకు రూ. 3 వేలు విరాళంగా అందించారు. ఎంపీడీవో బి.సత్తయ్య, మాజీ ఎంపీపీ గంట రాములు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పోతుగంటి రాజు, ఎంపీటీసీలు బోడకుంట శంకర్, బోడకుంట లక్ష్మిచిన్నస్వామి, సర్వర్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, జడ్పీటీసీ సభ్యుడు లంక సదయ్య, తహసీల్దార్ సి.రాంమోహన్, ఎంపీడీవో పోలు సురేష్, ఎంఈవో కుమారస్వామి, ఎస్సై ఉమాసాగర్, ట్రాన్స్‌కో ఏఈ తిరుపతి, ఏపీఎం పద్మ, ఏపీవో మంజుల, డాక్టర్ శ్రీనివాస్ రాజు, పశు వైద్యురాలు హిమజ, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, మండల ఉపాధ్యక్షుడు కొనుకటి మల్లారెడ్డి, సర్పంచి మాదాసి సతీష్, ఎంపీటీసీ సభ్యులు పొట్యాల మొండయ్య, బంగారి లావణ్య, పీఏసీఎస్ ఛైర్మన్లు వంగళ తిరుపతిరెడ్డి, కొట్టె సమ్మయ్య, ఏఎంసీ ఛైర్మన్ జిన్న రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.


ఎలిగేడు: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజమ్మ, ఎమ్మార్సీలో మండల విద్యాధికారి కవిత, పీఏసీఎస్‌లో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పోస్టాఫీస్, బ్యాంకులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఆటో కార్మికులు, కులసంఘాలు తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మిఠాయిలను పంచి సంబరాలను జరుపుకున్నారు. ఎంపీడీవో సుధాకర్, ఎంపీటీసీలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జూలపల్లి: తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో, మండల విద్యావనరుల కేంద్రంలో, వెలుగుదీప్తి మండల సమాఖ్య, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ మార్కెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, సబ్‌స్టేషన్లలో, పీఏసీఎస్, గ్రామ పంచాయతీల్లో, పాఠశాలల్లో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులు వివిధ విన్యాసాలు చేస్తూ అలరించారు. నృత్యాలు చేశారు.


సుల్తానాబాద్‌లో జెండావందనం చేస్తున్న న్యాయమూర్తి తిరుపతి


వేడుకల్లో తహశీల్దార్ రజిత, తదితరులు


మాజీ ఎమ్మెల్యే రాజమల్లు జెండావందనం


ఓదెల: కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

పెద్దపల్లి

ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తులకు గడువు పెంపు

సుల్తానాబాద్, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తులకు ఈనెల 18 వరకు గడువు పెంచుతున్నట్లు ఎంపీడీవో వినోద్ పేర్కొన్నారు. నాలుగు రోజులు వరసగా ప్రభుత్వ సెలవులు రావడంతో దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు ఇబ్బందులు పడిన దృష్ట్యా అభ్యర్థుల అభ్యర్థన మేరకు గడువు పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 18న సాయంత్రం 5గంటలోపు సంబంధిత దరఖాస్తుతోపాటు పత్రాలు జతచేసి కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

వార్డు సమస్తం... సమస్యల పథం

కాలనీ కబుర్లు

ప్రాంతం: తెనుగువాడ, నల్లపోచమ్మవాడ, ఈద్గాకాలనీ, ధర్మారం రోడ్డు

జనాభా:	1788
ఓటర్లు:	1363
ప్రధాన సమస్యలు:	మురికి కాలువలు, రోడ్లు

14వ వార్డు దుస్థితి

పెద్దపల్లి, న్యూస్‌టుడే: శ్రామికులు, కూలీలు ఎక్కువగా నివసించే 14వ వార్డులో అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. ఒకవైపు గుండం చెరువు కట్ట మరో వైపు ధర్మారం రహదారితో వార్డు వాసులు నిత్యం కష్టాలతో సహవాసం చేస్తున్నారు. గుండం చెరువు నుంచి వచ్చే వరద నీరు నేరుగా నివాసగృహాలకు వెళ్లడం, ధర్మారం రోడ్డు ఇరుకుగా ఉండడంతో తరుచు పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దేవిడి నుంచి చేపట్టిన రహదారి విస్తరణ పనులు పూర్తి చేయకపోవడంతో కాలనీవాసులపై ప్రభావం చూపుతుంది. ఇది ఇబ్బందిగా మారింది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం చేపట్టిన పనులతో ఆరు నెలల క్రితం ధ్వంసమైన తాగునీటి పైపులైన్లను మర్మమతులు చేయకపోవడంతో రహదారి మొత్తం బురదనీటితో గుంతల మయంగా మారింది. ఈ రహదారి ఆర్‌అండ్‌బీ పరిధిలోనిది కావడంతో నగరపంచాయితీ అధికారులు మరమ్మతులు చేయడం లేదు. నగర పంచాయితీ కారణంగా రహదారి ధ్వంసమైంది. ఆర్‌అండ్‌బీ పట్టించుకోవడం లేదు. అదేవిధంగా ముస్లిం శ్మశాన వాటిక నుంచి తెనుగువాడ పాఠశాలకు వెళ్లే దారి వద్ద మలుపు ప్రమాదకరంగా ఉండడం, దీనికితోడు ఇటీవల కొందరు రోడ్డుపై ఎత్తుగా మట్టిపోయడంతో ద్విచక్రవాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా వార్డులో పూర్తిస్థాయిలో సీసీ రహదారుల నిర్మాణం జరగాల్సి ఉంది. మురికి కాలువల పరిస్థితి అధ్వానంగానే ఉంది.



ధర్మారం రోడ్డులో మంచినీటి పైప్‌లైన్ లీకేజీ దృశ్యం

సమస్యలివిగో..!

1. వార్డులో వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉంది. వారం రోజులు దీపాలు వెలిగితే నెల రోజులు చీకట్లను వెదజల్లుతాయి.

2. బాలహన్‌మాన్ దేవాలయం నుంచి ధర్మారం రోడ్డు వరకు రహదారి పూర్తిగా ధ్వంసమైంది.

3. ధర్మారం కూడలి సమీపంలోని బోర్‌వెల్ వద్ద కేబుల్ పనుల కోసం తవ్వించిన గుంత పూడ్చకపోవడంతో ఆరు నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

4. గుండం చెరువు దిగువ ప్రాంతంలో రహదారిని సీసీగా అభివృద్ధి చేయకపోవడంతో వర్షం కురిస్తే రహదారి బురదమయం అవుతుంది. ఇదే పరిస్థితి ఈద్గాకాలనీలో నెలకొంది.

5. వార్డులో మురికికాలువలు శిథిలం కావడంతో పందుల సమస్య తీవ్రంగానే ఉంది.




నల్లపోచమ్మవాడలోని మట్టిరోడ్డు పరిస్థితి

రహదారి నిర్మించండి: రిజ్వానా బేగం



వర్షం కురిసిన ప్రతిసారి రహదారి బురదమయం అవుతుంది. నల్లపోచమ్మ ఆలయానికి వెళ్లేందుకు కూడా ఇదే ప్రధాన రహదారి కావడంతో వర్షం కురిసిన సమయంలో భక్తులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాల్సి ఉంది.

వర్షం కురిస్తే కష్టమే: మహ్మద్ ఇసా



వర్షం కురిసిన సమయంలో వార్డు వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. వరదనీరు కట్టపై నుంచి నేరుగా ఇళ్లలోకి వస్తుంది. వరదనీటితోపాటు బురద రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా కట్ట నుంచి వరదనీరు రాకుండా గోడ నిర్మిస్తే మేలు జరుగుతుంది.

ధర్మారం రోడ్డును బాగుచేయాలి: షీమీమ్



వార్డులో సమస్యలనేకం ఉన్నా ధర్మారం రోడ్డు ప్రధాన సమస్యగా మారింది. రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోవడంతో రహదారి యావత్తు గుంతల మయంగా మారింది. దీంతో కాలనీవాసులకు రాత్రిళ్లు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలి.

అభివృద్ధి నిధుల కోసం ప్రయత్నం: షేక్ షాహిదా, వార్డు సభ్యురాలు



వార్డులో మురికి కాలువల సమస్య తీవ్రంగా ఉంది. 60 శాతం సీసీ రోడ్లు నిర్మితమయ్యాయి. మిగిలిన రహదారుల నిర్మాణం కూడా చేపట్టేందుకు ప్రతిపాదనలు చేశాం. నగరపంచాయితీలో నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో రహదారుల అభివృద్ధి జరగలేదు. అదేవిధంగా వీధి దీపాల సమస్య పరిష్కారం, పందుల నివారణకు కోసం ప్రయత్నిస్తున్నాం.

కొలనూరులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల మండలం కొలనూరులో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను స్థానికంగా ఘనంగా జరుపుకున్నారు. ఉట్టికొట్టి వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు టీ షర్టుల అందజేత

మల్యాల(కాల్వశ్రీరాంపూర్), న్యూస్‌టుడే: మల్యాల ఆదర్శ పాఠశాలలో క్రీడా విద్యార్థులకు లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రావు టీ షర్టులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టీ షర్టులు అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి గుర్తింపు తీసుకరావాలన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు అందించిన దుస్తులు, టై, బెల్టులు, ప్లేట్లు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అందజేశారు. ఎంపీపీ గోనె గొని సారయ్య గౌడ్, జడ్పీటీసీ సభ్యుడు లంక సదయ్య, సర్పంచులు జక్కి రవీందర్, మాదాసి సతీష్, ప్రిన్సిపల్ జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలని వినతి

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెద్దపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాల బస్సు కింద పడి మృతిచెందిన విద్యాహాసిని అనే బాధిత విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్లకుగంతలకు కట్టుకొని ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థిని కుటుంబానికి ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. లెనిన్, రవీందర్, ప్రశాంత్, కుమార్, రాజు, శ్రీనివాస్, సతీశ్, మహేందర్ పాల్గొన్నారు.

విషపూరితమైన నీరుతాగి గొర్రెలు మృతి

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన ఇద్దరు వ్యక్తుల 16 గొర్రెలు విషపూరితమైన నీరుతాగి మృత్యువాతపడ్డాయి. అప్పన్నపేటలోని పోచయ్య, లక్ష్మన్ అనే ఇద్దరు గొర్రెలను మేపేందుకు రామపూర్ వరకు వెళ్లగా మధ్యలో పంటపొలాల్లోని విషపూరితమైన నీరు తాగినట్లు తెలిపారు. దీంతో 16 గొర్రెలు మృతి చెందినట్లు తేలింది. పశువైద్యుడు కమలాకర్‌తో పరీక్షలు నిర్వహించగా విషపూరితమైన నీరు సేవించడంతో మరణించినట్లు చెప్పారు.

సేవా దృక్పథంతో బస్ షెల్టర్ నిర్మాణం

పెద్దాపూర్(జూలపల్లి),న్యూస్‌టుడే: సేవా దృక్పథంతోనే పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం నల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బస్ షెల్టర్ నిర్మాణం చేయనున్నట్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నల్ల మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దాపూర్‌లో బస్ షెల్టర్ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పని చేయాలి

కాచాపూర్(జూలపల్లి),న్యూస్‌టుడే: ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జి.రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. కాచాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు 20 బెంచీలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మంత్రి ఈటెల రాజేందర్ సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సౌకర్యార్థం సరిపడ బెంచీలను అందజేయనున్నట్లు చెప్పారు. తనకు సాధ్యమైనంత మేరకు ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను తీర్చుతానని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రపంచానికి జ్ఞానభిక్ష పెట్టిన దేశం

జూలపల్లి: ప్రపంచానికి నాగరికత నేర్పి జ్ఞానభిక్ష పెట్టిన దేశం మన భారతదేశమని సామాజిక సమరసతా వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక జూపిటర్ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశం కోసం తమ సర్వస్వాన్ని దారపోసిన వీరుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం విద్యార్థులకు ఉందన్నారు. మహనీయుల త్యాగాల కారణంగానే ఈ రోజు స్వేచ్ఛగా ఉంటున్నామని పేర్కొన్నారు. సర్పంచి వెంకయ్య, విద్యార్థి యువజన సంఘాల నాయకులు ప్రదీప్‌కుమార్‌గౌడ్, కరస్పాండెంట్ కుమార్ ఉన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ప్రశంస

కుమ్మరికుంట(జూలపల్లి),న్యూస్‌టుడే: కుమ్మరికుంట ప్రభుత్వోన్నత పాఠశాలలో చదివిన దొడ్డ వినీత 9.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలవగా మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రశంసించారు. రచయిత చమన్‌సింగ్ రూ. 1,116, పూర్వ విద్యార్థి తుమ్మ నరేశ్ రూ. 1,116కు అందజేశారు. చమన్‌సింగ్ ప్రశంస పత్రాన్నిచ్చారు. ఈ వేడుకల్లో సర్పంచి శాతాళ్ల సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు వీసారపు శ్యామల, ప్రధానోపాధ్యాయులు రాజమల్లు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆర్య వైశ్యులకు శ్మశానవాటికకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కొమురవెల్లి రాంమూర్తి, రాజేశం, పల్లా సురేష్, నగునూరి అశోక్, మాదూరి ప్రసాద్, వీరభద్రయ్య, అల్లెంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీ జాబితాలో చేరిస్తేనే సామాజికాభివృద్ధి

ఓదెల: గ్రామాలు, పట్టణాల్లో రజక సామాజిక వర్గానికి చెందిన వారు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక నేటికి కటిక పేదరికంలో మగ్గుతున్నారని ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి పేర్కొన్నారు. పాదయాత్ర మంగళవారం ఓదెలకు చేరుకున్న సందర్భంగా ఆమె మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రజకులకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తమ సామాజికవర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇందుకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నాయకులు లక్ష్మన్, నస్పూరి రామస్వామి, మేడిచల్మల చంద్రయ్య, రామదుగు కృష్ణ, వెంకటేష్, శ్రీనివాస్, సమ్మయ్య, కొంరయ్య, శేఖర్, రాములు, లలిత, విజయ పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు. నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి, ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. R.J. ఎంటర్‌ప్రైజెస్, ✆ 82978 57211.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

READYMADE & TEXTILES

***భారీ డిస్కౌంట్** ఆఫర్* ముందెప్పుడు లేనివిధంగా సారీస్, రెడిమేడ్స్, మెటీరియల్స్, టాప్స్‌పై హోల్‌సేల్ ధరల కంటే తక్కువ ధరలకే, స్టాక్ క్లియరెన్స్ సేల్, వీకెంట్ ప్రత్యేక ఆఫర్ (Aug 10 - Aug 16) స్టాకు ఉన్నంతవరకే. బ్రాండెడ్ ఇన్నర్‌వేర్ & లెగ్గింగ్‌లపై భారీ తగ్గింపు. సుప్రియ ఫ్యాషన్స్, క్రిస్టియన్ కాలనీ, కరీంనగర్. ✆ 95021 32576.

BUILDING & CONSTRUCTION

కరీంనగర్‌లో మొట్టమొదటి సారిగా అతి తక్కువ ధరలో స్లాబ్ ఏరియాపై ఫీటుకు కేవలం రూ॥ 1100/- మాత్రమే. అతి తక్కువ సమయంలో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వబడును. Arclines Engineer & Builders. Cell: 70137 83817, 97003 58440.

COMPUTER EDUCATION

MULTIMEDIA

మీడియా & ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఉద్యోగం పొందడమే మీ లక్ష్యమా? అయితే రండి "QAG ఆనిమేషన్"లో మీడియా డిజైన్/ప్రింట్ డిజైన్/3D ఇంటీరియర్ డిజైన్/ Adv-సినీగ్రాఫిక్స్/2D/3D ఆనిమేషన్/వెబ్‌డిజైన్ కోర్సులలో 51% ఫీజు రాయితీతో శిక్షణతో పాటు ఉద్యోగం పొందండి # అర్హత: 10th/ఇంటర్/డిగ్రీ (P/F)-ఈ ఆఫర్ మొదటి 10 అడ్మిషన్లకు మాత్రమే # సంప్ర॥ QAG ఆనిమేషన్, కరీంనగర్. Cell: 79015 30609.

REAL ESTATE

LAND FOR SALE

సికింద్రాబాద్ జూబ్లి బస్టాండు నుండి 15 కి.మీ. దూరంలో కరీంనగర్ హైవేకు ఆనుకొని మజీద్‌పూర్ చౌరస్తా మేడ్చల్ క్రాస్ దగ్గర 23 ఎకరముల భూమి అమ్మకానికి కలదు. Cell: 9866122639, 8247369929.

JOBS

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Nr. Petrol Pump, HNK. 9032695333.

కరీంనగర్ జ్యోతినగర్‌లోని కవిత సారీ సెంటర్‌లో పర్మినెంట్‌గా పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ & సేల్స్‌మెన్స్ కావలెను. లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. Cell: 98487 86860.

రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ చానల్ కరీంనగర్ బ్రాంచ్ నందు ఉద్యోగవకాశంలు. వయస్సు: 25 పై. అర్హత ఏదైన డిగ్రీ, 1 సం॥ మార్కెటింగ్ అనుభవం ఉన్నవారు. జీతం: 20,000/- + ఇన్సెంటీవ్స్. ✆ 93476 60954.

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గల విజ్‌డమ్ హైస్కూల్‌లో పనిచేయుటకు Male & Female Wardens మరియు High School Telugu టీచర్ కావలెను. సంప్ర॥ 94404 45554, 94405 25432.

జాబ్ ఆఫర్: Shara గ్రూప్ ఆఫ్ కంపనీకి క్రొత్త జిల్లాలో పర్మినెంట్ ఉద్యోగాలు. నో ఫీజు. ఫ్రీ రూం. అ: 10th ఆపైన వ॥ 18 to 26 సం॥లోపు స్త్రీ/పు. జాబ్ కోసం ఈరోజు, రేపు సంప్ర: 79811 66439. GDK, KNR. D.No: 19-2-40.

అర్జంటుగా కావలెను షంషాబాద్ HYD ఏరియాలలో పనిచేయుటకు క్యాంటిన్ బాయ్స్ హౌస్ కీపర్స్, కార్గో సూ॥వైజర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం రూం + భోజనం ఫ్రీ నెలకు 19రోజులు డ్యూటీ 96668 77949.

3, 5 స్టార్ హోటల్‌లో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. రూం+ మీల్స్ ఫ్రీ. జీతం: 13,500 చదువు ఉన్నా లేకున్నా వ॥ 18 నుండి 32 సం॥ వరకు, ✆ 7032144066/ 8501014020

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, హుజూరాబాద్, గోదావరిఖనిలో సిగిరెట్ సేల్స్‌మెన్స్‌గా చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. జీతం: 10,000 ఆపైన, సంప్ర॥ Cell: 77020 00348, 98495 05548.

కరీంనగర్‌లోని వాటర్ ప్లాంట్ నందు పని చేయుటకు 3 వీల్స్, 4 వీల్స్ (ఆటో & కారు) డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. సంప్ర: 73967 00949, 90001 21881.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్రదించండి. ✆ 95500 82383

హుజూరాబాద్ వరంగల్ రోడ్ HP పెట్రోల్ బంకులో పనిచేయుటకు 3-హెల్పర్స్, 2-క్యాషియర్స్, నైట్‌వాచ్‌మెన్ కావలెను. బంకు నుండి 20 కి.మీ పరిదిలోపువారు కావలెను. సంప్ర: 94938 85345.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 95536 50060 / 95536 33437

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్స్ శనివారం వీక్లి మార్కెట్ కరీంనగర్‌లో పనిచేయుటకు స్వీపర్స్ (2) (కరీంనగర్ లోకల్ వారికి ప్రాధాన్యత) జీతం: 3500/-. స్వయంగా సంప్రదించండి.

ఫుడ్ డెలివరీ కంపెనీలో పనిచేయుటకు పార్ట్ టైం డెలివరీ బాయ్స్ కావలెను. (3500 - 6000) లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. సంప్ర: 94942 25400

కరీంనగర్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన రిసెప్షనిస్ట్, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cell: 99492 87571, 99668 27072.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



భారీ జాతీయ పతాకంతో విద్యార్థుల ప్రభాతభేరీ దృశ్యం



జాతీయపతాకాలతో సీఐ పి.ప్రశాంత్‌రెడ్డి ,యువకులు

నిత్య జనగణమనకు జమ్మికుంటలో శ్రీకారం

జాతీయ గీతాలాపన షురూ!

న్యూస్‌టుడే,జమ్మికుంట: జనగణమన గేయంతో ఎక్కడివారు అక్కడే నిల్చిపోయారు... జాతీయ భావంతో గేయాన్ని ఆలపించారు. రహదారుల పక్కన వెళ్లేవారు, వాహనాల్లో వెళ్లే ప్రయాణికులు జాతీయ గీతాలాపన చేశారు... కూడళ్లు, బాటసారులు, పలు పనులకు వీధులకు వచ్చిన స్థానికులు జాతీయ గీతాలాపన చేసి, వందనం చేశారు. నిత్యం జనగణమన కార్యక్రమానికి పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమం జమ్మికుంటలో మంగళవారం షూరు చేశారు. ఉదయం 8గంటలకు పోలీస్‌స్టేషన్ నుంచి సైరన్, సూచనల అనంతరం మైక్‌ల ద్వారా జాతీయ గేయం ఆరంభంతో జమ్మికుంటలోని కూడళ్లు, వీధులు, ఆర్వోబీ వంతెన హుజూరాబాద్, కొత్తపల్లి వైపు, వీణవంక రహదారులతో పాటు మార్గాల్లో జాతీయ గీతాన్ని ఆలపించి, పతాకానికి వందనం చేశారు. పిల్లపాపలతో వెళ్లే తల్లులతో పాటు వాహనాలను నడిపే డ్రైవర్లు, వాహన చోదకులు ఎక్కడివారు అక్కడే నిల్చొని జాతీయను చాటారు. జమ్మికుంట సీఐ పి.ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు జమ్మికుంటలో నిత్యం జనగణమన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే, స్థానిక గాంధీ చౌక్ వద్ద సీఐ ప్రశాంత్‌రెడ్డితో పాటు విద్యార్థులు, బాటసారులు, పలువురు ప్రజాప్రతినిధులు జాతీయ గీతాలాపన చేశారు. గాంధీచౌక్ వద్ద సీఐ మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఆర్వోబీ వంతెన రహదారిలో పాటు పలు మార్గాల్లో వెళ్లే వారు జాతీయ గేయాన్ని అలపించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసులు చేపట్టిన నిత్యం జనగణమనకు ఆరంభం రోజు మంచి స్పందన కన్పించింది. న్యూమిలినియం పాఠశాల విద్యార్థులు పెద్ద సైజ్ జాతీయ పతాకంతో ప్రభాత బేరీలో పాల్గొన్నారు. విద్యార్థులు పిరమిడ్ నిర్వహించి, జాతీయ జెండాతో నినాదాలు చేశారు. తెలంగాణ సాంస్కృతిక బృందం గేయాలతో ఆకట్టుకున్నారు. యువకులు జాతీయ జెండాలతో వేడుకలో పాల్గొన్నారు.



రోడ్డుపై జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం

దేశభక్తి నినాదాలతో గాంధీచౌక్..!!

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జమ్మికుంట గాంధీచౌక్ కూడలి దేశభక్తి నినాదాలతో స్ఫూర్తినిచ్చింది. గాంధీచౌక్ వద్ద నగరపంచాయతీ ఛైర్మన్ రామస్వామి పతాకావిష్కరణ చేయగా, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు తరలి వచ్చారు. భారీగా నిర్వహించిన వేడుకలో స్థానికులు అత్యధికంగా తరలి రావటం విశేషం.

కొండగట్టులో పోటెత్తిన భక్తజనం

మల్యాల, న్యూస్‌టుడే: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తజనంతో కిటకిటలాడింది. శ్రావణ మాసంలో చివరి మంగళవారంకావడంతో పాటు విద్యాసంస్థలకు వరుస సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఉదయం 4.30గంటలకే ఆలయాన్ని తెరవడంతో భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు. ఉచిత, ప్రత్యేక దర్శనానికి భక్తులు గంటల తరబడి బారులు తీరారు. పలువురు దంపతులు ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు కూడా నిర్వహించారు. ఆలయ ఏఈ అమరేందర్, ఏఈవో బుద్ది శ్రీనివాస్ పర్యవేక్షణలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూశారు. ప్రముఖల పేరుతో వచ్చే భక్తులకు ప్రత్యేక ద్వారం వద్ద ఉచిత దర్శనానికి అనుమతించకపోవడంతో సాధారణ భక్తులకు ఇబ్బందులు తప్పినట్లు పలువురు తెలిపారు. శని, ఆది, సోమవారాల్లో వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.12లక్షల ఆదాయం సమకూరగా, ఒక్క మంగళవారం నాడే రూ.6 లక్షలకు పైగా ఆదాయం వచ్చినట్లు ఆలయ సూపరింటెండెంటు తెలిపారు.



కోనేరువద్ద భక్తుల రద్దీ



అంజన్న దర్శనానికి ఆలయం బయట బారులు తీరిన భక్తులు

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన జవాన్

మల్యాల, న్యూస్‌టుడే: దేశరక్షణ కోసం హిమాలయాల్లోని సియాచిన్ ప్రాంతంలో -50 డిగ్రీల ఉష్ణోగ్రతలో రెండేళ్ల పాటు విధులు నిర్వర్తించి ఇటీవలే సెలవుపై వచ్చిన మల్యాలకు చెందిన కీసర గణేష్ అనే సైనికుడు మంగళవారం పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా మల్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మంద సుజాత, యంగ్‌రైజర్స్ యువజన సంఘం సభ్యులు కల్సి మహేష్ రూపొందించిన 50 అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, మండల గీత కార్మిక సంఘం అధ్యక్షుడు నాంపెల్లి గౌడ్, యంగ్‌రైజర్స్ యువజన సంఘం సభ్యులు సైనికుడు గణేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మండల తెరాస యువజన విభాగం నాయకుడు సుమన్, వార్డు సభ్యుడు స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న జవాన్ గణేష్

మిస్ ఆసియా పోటీలో యువతి ప్రతిభ

జ్యోతినగర్, న్యూస్‌టుడే: థాయ్‌లాండ్‌లోని చౌన్‌బురి ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగిన మిస్ ఆసియా పోటీల్లో రామగుండం ప్రాంతానికి చెందిన చిగురు మాధురి ప్రతిభ కనబరిచింది. సాఫ్ట్ స్కిన్ ఉపవిభాగంలో మాధురి ప్రశంసలు పొంది రెండో రన్నరప్‌గా నిలిచింది. వివిధ విభాగాల్లో మిస్ ఆసియా పోటీలు జరగగా, అయిదు దేశాల నుంచి 22 మంది యువతులు పాల్గొన్నారు. మాధురి ప్రతిభపై ఎన్టీపీసీ పీటీఎస్‌కు చెందిన ఆమె తల్లిదండ్రులు వసుంధర, సీహెచ్.మోహన్ హర్షం వ్యక్తం చేశారు.



పురస్కారంతో మాధురి

తుది విడత ధ్రువపత్రాల పరిశీలన రేపు

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : ఎంసెట్-2017(బైపీసీ స్ట్రీమ్) అభ్యర్థులకు ఈ నెల 17న చివరి విడుత ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజగోపాల్ తెలిపారు. సంబంధిత అభ్యర్థులు గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సహాయ కేంద్రంలో హాజరుకావాలని సూచించారు. 1 నుంచి చివరి ర్యాంకు వరకు అభ్యర్థులు అసలు, నకలు ధ్రువపత్రాలతో హాజరవ్వాలని అన్నారు. ఇప్పటివరకు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరవని అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. పరిశీలన అనంతరం ఈనెల 17, 18వ తేదీల్లో వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలన్నారు. తొలి విడతలో పొందిన సీటుతో అసంతృప్తిగా ఉంటే ఈ రెండు రోజుల్లో వెబ్ ఆప్షన్‌లు నమోదు చేసుకోవాలన్నారు.

వృత్తి నైపుణ్యత.. వ్యక్తిత్వ నిర్మాణంపై శిక్షణ



న్యూస్‌టుడే, కలెక్టరేట్(కరీంనగర్)

వృత్త్యంతర శిక్షణ దశాబ్దాలవుతోంది.. ఏదైనా సమస్య వస్తే స్వతహాగా దస్త్రం నిర్వహించే సత్తా లేకపోవడం.. పదవీ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగుల సహకారం తీసుకోవడం అడపాదడపా జరుగుతున్న ప్రక్రియ. కాపీ పేస్ట్ విధానానికి చరమగీతం పాడుతూ ప్రభుత్వ కార్యవర్గాలు స్వయంగా నిర్వహించేలా సన్నద్ధులను చేయాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. ఏ రకమైన దస్త్రమైనా సొంతంగా తయారుచేసేలా శిక్షణనివ్వాలని నిర్ణయించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగులను ఆయా విభాగాల్లో మళ్లీ విధుల్లోకి తీసుకోవడం.. వారిపైనే యువ ఉద్యోగులు ఆధారపడుతున్నారు. సదరు విధానానికి స్వస్తి చెప్పాలని ఇటీవల పదవీ విరమణ పొందినవారి సేవలకు మంగళం పాడాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి జిల్లా అధికారి వరకు మూడు రోజుల పాటు శిక్షణనివ్వాలని ఆదేశించగా బుధవారం నుంచి ఉమ్మడి జిల్లా అధికారులు, ఉద్యోగులకు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం వరకు విడతలవారీగా శిక్షణనివ్వనున్నారు. పాలన క్షేత్రస్థాయికి చేరాలని ప్రభుత్వం గత 10 నెలల క్రితం జిల్లాలను విభజించగా ఆశించిన స్థాయిలో సేవలందడం లేదు. ఈ క్రమంలో శిక్షణ కీలకపాత్ర పోషించనుంది.

- జిల్లా అధికారులతో పాటు శాఖాధిపతులకు అవగాహన
- ఉమ్మడి జిల్లాలో 1250 మంది ఎంపిక
- 28 గంటల్లో 15 అంశాల విశ్లేషణ.. రేపటి నుంచి మొదలు

క్షేత్రస్థాయి నుంచి...

ప్రభుత్వ రంగ అన్ని శాఖల విభాగాల అధిపతులు, ద్వితీయ శ్రేణి సిబ్బందికి మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై దిశానిర్దేశం చేసి సత్వర సేవలందించేలా చొరవ తీసుకోనున్నారు. 15 అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయగా ఉమ్మడి జిల్లా కేంద్రంగా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల వారికి శిక్షణనివ్వనున్నారు. ఆయా జిల్లాల పరిధిలో 1250 మందిని ఎంపిక చేయగా ఈ నెల 16నుంచి ఈ లెర్నింగ్ పేరిట శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 2012 నేషనల్ పాలసీ ట్రైనింగ్(ఎన్‌పీటీ) ఆయా విభాగాల్లోని ప్రథమ, ద్వితీయ శ్రేణి అధికారులకు వివిధ అంశాలపై నైపుణ్యతను పెంచాల్సిన అవసరముందని సూచించగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో జిల్లాలో ప్రభుత్వపరంగా సుమారు 43 శాఖలున్నాయి. ఆయా శాఖాధిపతులతో పాటు ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యాధికారులు, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ తదితర ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపళ్లకు శిక్షణ ఇవ్వనున్నారు. వీరితోపాటు ఆయా శాఖల్లో ద్వితీయ శ్రేణి అధికారులకు కూడా తర్ఫీదు ఇస్తారు.

వ్యక్తిత్వంపై శ్రద్ధ

ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆయా విభాగాల్లోని పద్ధతులు, ఉద్యోగులు అనుసరించాల్సిన విధానాలు, ప్రజలకు సత్వర సేవలు అందించడానికి ఈ లెర్నింగ్ ద్వారా మెలకువలను నేర్పించనున్నారు. మారుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని సాధించేందుకు వ్యూహాలతో ముందుకెళ్లడం, ఈ క్రమంలో ఎదురయ్యే వ్యక్తి సంబంధాలు, నిర్ధారిత సమయంలో పనులు పూర్తి చేయడం, ఒత్తిడిని జయించడం, శాఖాధిపతిగా అనుసరించాల్సిన తీరు, ఆ శాఖలోని ఉద్యోగులందరిని ముందుకు తీసుకెళ్లడం, ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడం, ఇదే సమయంలో అందుకు అనువైన నిర్ణయాలు తీసుకోవడం, సదరు విషయాలను ప్రజలతో పాటు తన బృందానికి తెలియజేయడం, టీంను ఉత్తేజపరచడం, అలాగే అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను నిబంధనల ప్రకారం ఎలా నిర్వహించాలన్న తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

కమిటీ పర్యవేక్షణ..

శిక్షణ కార్యక్రమం జయప్రదంగా జరిగేలా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. నిర్దేశిత ఉద్యోగులు, అధికారులు హాజరయ్యేలా చేయడం, సమయపాలన పాటించేలా దిశానిర్దేశం చేయడం వారి విధి.. జిల్లాల వారీగా శిక్షణ కార్యక్రమానికి కావాల్సిన వసతులు, ఇతరత్రా సౌకర్యాలను కమిటీ కల్పించింది. కన్వీనర్‌గా ఆయా జిల్లాల ముఖ్య ప్రణాళిక అధికారి, సభ్యులు ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా విద్యాధికారి, జిల్లా శిక్షణ కేంద్రం సమన్వయకర్తను నియమించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కలిపి మొత్తం 1250 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. జగిత్యాల జిల్లాలో 350 మందికి, కరీంనగర్‌లో 300, రాజన్న సిరిసిల్లలో 250, పెద్దపల్లిలో 300ల మందికి తర్ఫీదు ఇవ్వనున్నారు. బుధవారం నుంచి శుక్రవారం జరిగే శిక్షణకు నగరంలోని వాగేశ్వరి కళాశాల వేదిక కానుంది.

15 అంశాలు.. 28 గంటలు

ఈ లెర్నింగ్‌పై వివిధ అంశాల్లో ఆయా అంశాలపై శిక్షణ ఇవ్వనుండగా సదరు నిడివిలో పూర్తి చేయనున్నారు. మూడు రోజుల పాటు 15 అంశాలను 28 గంటల్లో వివరించనున్నారు. లక్ష్య నిర్దేశం 45 నిమిషాలు, వ్యక్తిగత విలువలు 70, సమయ యాజమాన్యం 60, ఒత్తిడి యాజమాన్యం 60, నాయకత్వం 75, బృంద నిర్మాణం 60, సమస్య పరిష్కారం, నిర్ణయం 90, మానవ సంబంధాలు 120, యాజమాన్యం 60, ఆవేశ నియంత్రణ 70, వ్యక్తిగత, వృత్తిపర ప్రభావం 60, మోటివేషన్ 75, సమాచార హక్కు చట్టం 75, కార్యవర్గాలు 90, పద్దులు, గణాంకాల నిర్వహణకు 75నిమిషాలు కేటాయించారు.

మానేరు జలాశయంలో పడి వ్యక్తి మృతి

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చింతకుంట శివారులోని దిగువ మానేరు జలాశయంలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. కొత్తపల్లి ఠాణా ఎస్సై రమేష్ తెలిపిన వివరాల మేరకు.. కరీంనగర్‌లోని కాపువాడకు చెందిన ఎన్.వేణుగోపాల్(40) పాల్వంచలోని టీఎస్ జెన్‌కోలో డీఈగా పనిచేస్తున్నాడు. మంగళవారం జలాశయం వద్దకు ఉదయపు నడకకు వెళ్లాడు. నడక పూర్తయిన తర్వాత కాళ్లు చేతులు శుభ్రం చేసుకునేందుకు బోటింగ్ ప్రాంతంలో నీళ్లలోకి దిగి లోతుకు జారిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడి తండ్రి రఘుపతిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులు మృతి

కోరుట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: కోరుట్ల మండలం అయిలాపూర్ మేజర్ గ్రామంలో విద్యుదాఘాతానికి రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. రైతు గణవేణి గంగమల్లయ్య (64) ఉదయం మక్కతోటకు నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. మల్లయ్య భార్య భూమక్క వ్యవసాయ కూలి పనికి వెళ్లింది. మధ్యాహ్నం అవుతున్నా గంగమల్లయ్య భోజనం చేసేందుకు ఇంటికి రాకపోవడంతో అతని కోడలు మౌనిక ఫోన్ చేసింది. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో సాయంత్రం వారి దగ్గరి బంధువును మక్కతోట వద్దకు వెళ్లి చూసిరమ్మని పంపించింది. అక్కడి వెళ్లి చూసేసరికి గంగమల్లయ్య చేతిలో తెగిపడ్డ విద్యుత్ తీగతో మృతిచెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణకుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అక్కడికి చేరుకున్న ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. మృతుడి కుమారుడు సత్యం ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాడు.



మృతి చెందిన గంగమల్లయ్య

శనివారంపేట(కొడిమ్యాల), న్యూస్‌టుడే: మండలంలోని శనివారంపేట గ్రామానికి చెందిన గాజుల దేవయ్య(55) అనే రైతు తన పొలం వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపిన వివరాల మేరకు దేవయ్య, భార్య అనసూర్యతో కలిసి తన సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. పొలంలో పంట వేయడానికి మంగళవారం డ్రైవర్‌తో కలిసి పొలాన్ని దున్నిస్తున్నాడు. తన పొలంమీదుగా ఉన్న విద్యుత్ సర్వీస్ తీగలు పొలం దున్నేటప్పుడు ట్రాక్టర్‌కు తగులుతాయనే ఉద్దేశంతో కర్రతో విద్యుత్తు తీగలను పైకెత్తే ప్రయత్నం చేశాడు. విద్యుత్తు తీగలు కర్రపై నుంచి జారి దేవయ్య మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య పేర్కొన్నారు. మృతుడి భార్య అనసూర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లచ్చయ్య తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలకు వివాహం కాగా ఇద్దరు కుమారులు సంజీవ్, మహేష్‌లు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటున్నారు.



మృతిచెందిన దేవయ్య



ప్రొటోకాల్ పాటించలేదని అడవిశ్రీరాంపూర్‌లో వాగ్వాదం

అడవిశ్రీరాంపూర్‌లో ప్రొటోకాల్ వివాదం

ముత్తారం, న్యూస్‌టుడే: ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వాతంత్ర్య వేడుకల అనంతరం జరిగిన సమావేశంలో ప్రొటోకాల్ పాటించలేదని, పార్టీల సమావేశంలా జరిపారని పలువురు నాయకులు స్థానిక ప్రధానోపాధ్యాయుడు, ఇంఛార్జి ఎంఈవోగా వ్యవహరిస్తున్న గడ్డం చంద్రయ్యపై విరుచుకుపడ్డారు. ప్రతిభచూపిన విద్యార్థులకు సమావేశంలో పలువురు ఆర్థిక సహాయం అందించారు. ఆ తర్వాత అసలు రాజకీయం చోటుచేసుకుంది. ప్రస్తుత మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు మద్దెల రాజయ్య మాట్లాడుతూ ఇది పార్టీ సమావేశమా..? పాఠశాల సమావేశమా..? అంటూ నేతలు ఎంఈవోలను నిలదీస్తూ ప్రశ్నించారు. ఎంఈవో ప్రొటోకాల్ పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠశాల సమావేశాన్ని రాజకీయ పార్టీ సమావేశంగా చేసి కొందరిని పిలిచి, మరికొందరిని విస్మరించడంపై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసినట్లు రాజయ్య తెలిపారు.

బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి...

గంగాధర, న్యూస్‌టుడే: కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిలోని గంగాధర మండలం వెంకటాయపల్లి వద్ద సోమవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై స్వరాజ్ తెలిపారు. జగిత్యాల నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో మృతదేహం ఉంచినట్లు ఎస్సై తెలిపారు.

మతి స్థిమితం లేని వ్యక్తి..

ఒద్యారం (గంగాధర): గంగాధర మండలం ఒద్యారంలో కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి సంచరిస్తున్న ఓ వ్యక్తి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై స్వరూప్‌రాజ్ తెలిపారు. కొద్దిరోజులుగా ఇక్కడే భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఒద్యారం గ్రామస్థులు చెప్పారు.



హత్య వివరాలను వెల్లడిస్తున్న సీఐ, వెనుక నిందితుడు

హత్య కేసులో నిందితుడి అరెస్టు

జమ్మికుంట, న్యూస్‌టుడే: తమ్ముడిని హత్య చేసిన ఘటనలో జమ్మికుంట నగరపంచాయతీ పరిధిలోని హస్మండపల్లికి చెందిన మాట్ల సంజీవ్‌ను సోమవారం రాత్రి అరెస్టు చేసినట్లు స్థానిక సీఐ పి.ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి సంజీవ్ తన సోదరుడు మధును గొడ్డలితో హత్య చేశాడన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొత్కులగూడెం చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా, తమను చూసి, సంజీవ్ పరారీకి యత్నించాడని చెప్పారు. గతంలో అతనికి మధుతో గొడవలు జరిగినట్లు పేర్కొన్నారు. హత్య చేసినట్లు అంగీకరించాడని, హత్యకు వినియోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు. అతన్ని రిమాండుకు పంపించనున్నట్లు వెల్లడించారు.

స్వాభిమాన సమాజంతోనే దేశాభివృద్ధి

ముకరంపుర: జాగ్రత్తమైన భారతీయ సమాజం, సామూహికంగా చైనా వస్తువులను బహిష్కరించడం ద్వారానే దేశంలో యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు లభిస్తాయని ఆర్.ఎస్.ఎస్. తెలంగాణ ప్రాంత ప్రచారక్ పెదవెల్లి దేవేందర్ అన్నారు. 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం కరీంనగర్‌లోని ఆర్.ఎస్.ఎస్. కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సంఘచాలక్ డాక్టర్ గట్టు మురళీమనోహర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ పౌరుడిగా హక్కులతో పాటు బాధ్యతలను గుర్తుంచుకోవాలని బాధ్యతలతోనే స్వాభిమాన సమాజం నిర్మాణమవుతుందని అన్నారు. ప్రస్తుత తరుణంలో చైనా వస్తువులను సామూహికంగా బహిష్కరించడం స్వాభిమానానికి సంకేతంగా అభివర్ణించారు. 65 శాతం యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు లభించడం ద్వారా భారత్ అగ్రరాజ్యంగా అవతరిస్తుందని పేర్కొన్నారు. చైనా వస్తువుల బహిష్కరణపై ప్రజల్లో పూర్తిగా చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ప్రాంత బౌద్ధిక ప్రముఖ్ దక్షిణామూర్తి, నగర సంఘచాలక్ డాక్టర్ రమణాచారి, విభాగ్ ప్రచారక్ చమర్తి దేవేందర్‌రాజు, మురళీధర్, సదాశివరెడ్డి, బాలరాజ్, శశిధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవేందర్

శతాధిక వృద్ధురాలు మృతి

సైదాపూర్ న్యూస్‌టుడే: రాయికల్ గ్రామానికి చెందిన గుంపుల కనకమ్మ (110) శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఇటీవల అనారోగ్యం పాలయిన ఆమె పరిస్థితి విషమించటంతో ఇంట్లోనే మృతి చెందారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఊసకోయిల ధనలక్ష్మి, సర్పంచి పద్మ కనకమ్మ కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపారు.

రైలు కిందపడి ఆత్మహత్య

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెద్దపల్లి పట్టణ శివారులో రైలు కింద పడి చొప్పరి రమేశ్ (30) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రమేశ్ పెద్దపల్లి శాంతినగర్‌లో నివసముంటూ హమాలీగా పని చేస్తున్నట్లు తెలిపారు. రమేశ్‌కు ఇటీవల వివాహం జరగగా మంగళవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆత్మహత్యకు కారణాలు పూర్తిస్థాయిలో తెలియరాలేదని చెప్పారు. మృతుడి భార్య ఈజీఎస్‌లో ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు.

కాళికను నేను..



గోదావరిఖని: ఎన్టీపీసీ మైదానంలో జాతీయ జెండాతో విద్యార్థినుల నృత్యం







కరీంనగర్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి రాజేందర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



పెద్దపల్లిలో విద్యార్థినుల ప్రదర్శన



మువ్వన్నెలు.. స్వాతంత్ర్య కాంతులు

నాలుగు జిల్లాల్లో ఘనంగా వేడుకలు



కరీంనగర్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ఈటల రాజేందర్



సిరిసిల్ల: వేడుకలకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్



పెద్దపల్లిలో గౌరవ వందనం స్వీకరిస్తున్న శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ సుధాకర్‌రెడ్డి



జగిత్యాలలో గౌరవ వందనం స్వీకరిస్తున్న కొప్పుల



ఖనిలో విద్యార్థిని జానపద నృత్యం

జగిత్యాలలో పోతరాజుల విన్యాసాలు

సింగరేణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సంప్రదాయ నృత్యం






కరీంనగర్‌లో

మాతృదేశంపై ప్రేమను మనసులో తలుచుకుంటూ.. మువ్వన్నెలను మదినిండా నింపుకొని.. తెలంగాణ సంస్కృతి, పండుగలను ప్రతిబింబిస్తూ.. తెలంగాణ తల్లిని స్మరిస్తూ... స్వాతంత్ర్య దినోత్సవాన విద్యార్థుల నృత్య రూపకాలు అలరించాయి.. దేశభక్తిని తట్టి లేపే గీతాలు, నృత్యాలతో వివిధ పాఠశాలల విద్యార్థులు ఆహుతుల మనసు దోచుకున్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో జరిగిన ఉత్సవాల్లో సంబరాలు అంబరాన్నంటాయి.. కరీంనగర్‌లో మంత్రి ఈటల రాజేందర్, జగిత్యాలలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లిలో ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, రాజన్న సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను అందించారు. లబ్ధిదారులకు ఆస్తులను పంపిణీ చేశారు.

-ఈనాడు బృందం



వెల్గటూర్‌లో...



ఆకట్టుకున్న భారతపటం



ఎన్టీపీసీ మైదానంలో ఈడీ దూబే తదితరుల జెండా వందనం



జగిత్యాల: జాతీయ పతాకంతో బాలిక

ఖనిలో విద్యార్థిని నృత్యం



కరీంనగర్‌లో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్



సిరిసిల్ల: వేదికపై కలెక్టర్ కృష్ణభాస్కర్, మంత్రి కేటీఆర్, ఎస్పీ విశ్వజిత్‌కంపాటి



లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఆటోలో ప్రయాణిస్తున్న సాంస్కృతిక సారథి బాలకిషన్, మంత్రి రాజేందర్, ఎమ్మెల్సీ నారదాసు, మేయర్ రవీందర్‌సింగ్

కరీంనగర్‌లో..





కరీంనగర్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



జగిత్యాలలో చిన్నారుల నృత్యం



సీఐటీయూ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సెంటినరీకాలనీలో ఈ నెల 21, 22న నిర్వహించనున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 14వ మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆ యూనియన్ నాయకులు మంగళవారం సీఎన్‌సీ కాలనీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ఆర్జీ-3 బ్రాంచి కార్యదర్శి డి.కొమురయ్య మాట్లాడుతూ సెంటినరీకాలనీలో తొలిసారిగా రాష్ట్రమహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు సీఐటీయూ జాతీయ, రాష్ట్ర అగ్రనేతలు హాజరుకానున్నట్లు తెలిపారు.

స్వచ్ఛత పక్షోత్సవాలు ప్రారంభం

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సంపూర్ణ పారిశుద్ధ్య సాధనలో భాగంగా సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ యాజమాన్యం ఆధ్వర్యంలో చేపట్టనున్న స్వచ్ఛత పక్షోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి ప్రారంభించారు. సంపూర్ణ పారిశుద్ధ్యం సాధనలో భాగంగా 'స్వచ్ఛ పక్వాడ' కింద పదిహేను రోజులపాటు గనులు, కాలనీల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచే కార్యక్రమాలను చేపట్టింది. జీఎం కార్యాలయ ఆవరణలో జీఎంలు మొక్కలను నాటారు. ఎస్వోటు జీఎం పి. శ్రీనివాసు, సివిల్, పర్సనల్, ఎస్‌అండ్‌పీసీ అధికారులు నాగేశ్వర్‌రావు, దన్‌పాల్ శ్రీనివాస్, లక్ష్మినారాయణ హాజరయ్యారు.


భద్రత సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న రక్షణ జీఎం


మొక్క నాటి నీళ్లు పోస్తున్న రక్షణ జీఎం రవిసుధాకర్‌రావు


ఆర్జీ-2లో భద్రత సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న జీఎం విజయబాబు


జాతీయ పతాకంతో చిన్నారుల నృత్య ప్రదర్శన

ఉద్యోగులు దేశాభివృద్ధికి పునరంకితం కావాలి


కాలనీలో చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన


ఉత్తమ కార్మికుల కుటుంబాలను సన్మానిస్తున్న జీఎం దంపతులు

గోదావరిఖని, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో సింగరేణి ఉద్యోగులు పునరంకితం కావాలని రామగుండం ప్రాంత రక్షణ జీఎం రవిసుధాకర్‌రావు వెల్లడించారు. గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీహాలులో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన కార్మిక కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. ముందుగా జీఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం భద్రత సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కమ్యూనిటీహాలులో జాతీయ జెండాను ఎగురవేసి వివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ కార్మికులను సన్మానించిన ఆయన ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ఉద్యోగులు పని నైపుణ్యం పెంచుకుంటూ మరింత అంకిత భావంతో పని చేయాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి చేస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పర్సనల్ డీజీఎం హన్మంతరావు, పర్సనల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, కార్మిక నాయకులు సారంగపాణి, రియాజ్‌అహ్మద్, పోశం, సత్తయ్య, అధికారులు సాంబయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2లో పర్యావరణ హితంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో ప్రతి ఉద్యోగి పాత్ర ఉంటుందని జీఎం విజయబాబు అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కాలనీలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన జీఎం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి భద్రత సిబ్బంది నుంచి, ఎన్‌సీసీ కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వరకు డివిజన్‌లో 5 లక్షలు మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 2.5 లక్షల మొక్కలు నాటామన్నారు. ప్రతి ఉద్యోగి సమర్థవంతంగా బాధ్యత నిర్వహించినప్పుడే సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందన్న విషయాన్ని ఉద్యోగులు గ్రహించాలన్నారు. సింగరేణి గృహిణులు తమ ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ఉద్యోగులకు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛపఖ్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని సింగరేణి గనులు, కార్మికుల కాలనీలు పరిశుభ్రతకు ప్రతీకగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమని జీఎం అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన మహమ్మద్ అదంసమి, దుద్దిడ శంకర్, తంఇపుడి దుర్గకోటి, పెండ్లి రాములు, ఎన్. సంతోష్‌రెడ్డి, ఓదెల రాజయ్య, కారెంగుల నారాయణ దంపతులను జీఎం దంపతులు సుచిత్రరాణి-విజయబాబు పూలమాలతో సత్కరించి ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఇంఛార్జి ఎస్వోటూ జీఎం సుగుణాకర్, అధికారుల సంఘం అధ్యక్షులు జె. రమేష్, ఎన్వీ రావు, నాగేశ్వర్‌రావు, రాజారెడ్డి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు ఐలి శ్రీనివాస్, ఎన్.దశరథంగౌడ్, అశోక్‌చందర్‌రెడ్డి, మేనేజర్లు బి.వెంకటయ్య, ప్రసాద్, ఇతర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కార్మిక సంఘాల కార్యాలయాల్లో..

గోదావరిఖని: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సింగరేణి కార్మిక సంఘాల కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెబొగకాసం కార్యాలయంలో సంఘం నాయకులు పోచం జెండాను ఎగురవేయగా, హెచ్ఎంఎస్ కార్యాలయంలో రియాజ్‌అహ్మద్, భాస్కర్‌రావుభవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గట్టయ్య, సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో రాజలింగం, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కార్యాలయంలో మల్లేశ్ త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.


హెచ్ఎంఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రియాజ్‌అహ్మద్


సింగరేణి కాలరీస్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) కార్యాలయంలో...


తెబొగకాసం కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న పోచం


ఖనిలో జెండా ఎగురవేస్తున్న రక్షణ జీఎం రవిసుధాకర్‌రావు


సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) కార్యాలయంలో...


ఆర్జీ-3, పీపీఏల్లో పురస్కార గ్రహీతలు వీరే..

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: ఆర్జీ-3, ఏపీఏల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పదిమందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిన యాజమాన్యం వీరిని మంగళవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకల్లో సన్మానించింది. జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి చేతుల మీదుగా వీరు సత్కారాన్ని పొందారు. ప్రాంతీయస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఓసీపీ-2 ఈపీ ఆపరేటర్ మచ్చ రాంచందర్ రెడ్డి కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో సీఅండ్ఎండీ చేతుల మీదుగా సత్కారాన్ని అందుకోగా, ఓసీపీ-1 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గజేందర్‌రెడ్డికి ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ప్రతిభ నగదు పురస్కారాన్ని అందజేశారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన బొంపల్లి వెంకటేశ్వర్‌రావు (ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్, ఏఎల్‌పీ), చిప్ప శ్రీనివాస్ (ఓవర్‌మెన్, ఏఎల్‌పీ), జంగ కొమురరెడ్డి (హెడ్‌ఓవర్‌మెన్, పదోగని), పుప్పాల నర్సింగరావు (హెల్పర్, పదోగని), ఎంఏ షకీల్‌జానీ (ఈపీ సీనియర్ ఎలక్ట్రిషియన్, ఓసీపీ-1), రమేష్‌కుమార్ (ఈపీ వెల్డర్, ఓసీపీ-1), వరాల రాజయ్య (కన్వేయర్ ఆపరేటర్, ఓసీపీ-1 సీహెచ్‌పీ), పులి కొండాల్‌రెడ్డి (ఈపీ ఎలక్ట్రిషియన్, ఓసీపీ-2), కున్‌సోత్ కృష్ణ (ఈపీ ఆపరేటర్, ఓసీపీ-2).

నగదు ప్రోత్సాహకాల అందజేత

విధి నిర్వహణలో భాగంగా సింగరేణి సామగ్రి చోరీలను అడ్డుకొన్న భద్రత విభాగం జూనియర్ ఇన్‌స్పెక్టర్ రేనే రాజలింగుతోపాటు సెక్యూరిటీగార్డులు అగ్గి నాగరాజు, సీహెచ్ మల్లేష్, కలల ముత్యాంలకు యాజమాన్యం నుండి మంజూరైన నగదు ప్రోత్సాహకాలను జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి అందజేశారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖనిలో నిర్వహించిన వేడుకల్లో రామగుండం ప్రాంత రక్షణ విభాగం జీఎం రవిసుధాకర్‌రావు నుంచి సన్మానం పొందుతున్న కార్మికులు ఎడమ నుంచి వరుసగా కనకయ్య, రాజయ్య, సత్తయ్య, సత్యనారాయణ, సత్యం, రాజేశం, శ్రీనివాస్, బుచ్చిరామయ్య, గోపి, రాములు, రవీందర్. -గోదావరిఖని, న్యూస్‌టుడే



ఆర్జీ-1 ప్రాంతానికి హరితమిత్ర అవార్డు

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణిలో హరితహారం కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్జీ-1 ప్రాంతానికి హరితమిత్ర అవార్డుకు ఎంపిక చేయగా మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి జీఎం విజయ్‌పాల్‌రెడ్డి అందుకున్నారు. హైదరాబాద్ గోల్కొండలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జీఎంకు పురస్కారం ప్రదానం చేశారు.

సీఎం చేతుల మీదుగా.. 'భారత పోలీసు పతకం'


ముఖ్యమంత్రి చేతుల మీదుగా భారతీయ పోలీసు పతకాన్ని అందుకుంటున్న కరీంనగర్ అగ్నిమాపక కేంద్రాధికారి మల్లయ్య, కరీంనగర్ గ్రామీణ ఏసీపీ వి.తిరుపతి, అనిశా డీఎస్పీ టి.సుదర్శన్‌గౌడ్

న్యూస్‌టుడే, రాంనగర్: కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో పనిచేస్తున్న కరీంనగర్ గ్రామీణ ఏసీపీ ఉప్పు తిరుపతి, అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ టి.సుదర్శన్‌గౌడ్, కరీంనగర్ అగ్నిమాపక కేంద్రాధికారి బి.మల్లయ్య భారత పోలీసు పతకం అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ గోల్కొండ కోటలో జరిగిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్స్‌ను అందుకున్నారు. పోలీసు శాఖలో సమర్థంగా సేవలందించిన ఏసీపీ తిరుపతికి, అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపిన డీఎస్పీ సుదర్శన్‌గౌడ్‌కు, అగ్నిప్రమాదాల్లో ఆస్తి నష్టం తగ్గించడంలో కృషిచేసినందుకు మల్లయ్యకు 2015లో భారతీయ పోలీసు పతకం ప్రకటించగా ఈ స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చేతుల మీదుగా అందుకున్నారు.

విజయసారథికి పురస్కారం ప్రదానం

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్ గోల్కొండ ఖిలాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జిల్లాకు చెందిన సంస్కృత పండితుడు శ్రీభాష్యం విజయసారథికి విశిష్ట సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. పురస్కారం కింద రూ.లక్ష వెయ్యి నూట పదహారులతో పాటు జ్ఞాపిక అందించారు. సంస్కృతంలో అభ్యుదయ సాహిత్యాన్ని అందించిన శ్రీభాష్యం విజయసారథిని సీఎం గురు సమానులుగా భావించి పురస్కారం ప్రదానం తర్వాత ఆశీర్వచనాలు తీసుకున్నారు. అలస్యంగానైన ఈయనకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పురస్కారం దక్కిందని జిల్లాలోని సాహితీవేత్తలు, కవులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



శ్రీభాష్యంకు పురస్కారం ప్రదానం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

200 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ముకరంపుర, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించాలని అనుకున్న ఓ యువకుడు 200 మీటర్ల జాతీయ జెండాతో నగరంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులతో కలిసి ర్యాలీ చేపట్టి దేశభక్తిని చాటుకున్నాడు. నగరంలోని కిసాన్‌నగర్‌కు చెందిన సోమిడి వేణుప్రసాద్ ప్రస్తుతం శివసేన పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. 71వ స్వాతంత్ర దినోత్సవం ఎప్పటికి గుర్తుండిపోయేలా 200 మీటర్ల మూడు రంగులతో జాతీయ జెండాను సిద్ధం చేయించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన వేడుకల్లో 200 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీగా నిర్వహించారు. కార్ఖానగడ్డలోని గాంధీ చౌరస్తా నుంచి రాజీవ్‌చౌక్, టవర్‌సర్కిల్, తెలంగాణ అమరవీరుల స్తూపం, ఒకటో రాణా, బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కేడెట్లు, వివిధ పాఠశాలల విద్యార్థులు, స్థానిక యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని అందరికీ స్ఫూర్తిగా నిలిచారు.



మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన ఆడపిల్లలు

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లల జననం

మెట్‌పల్లి, న్యూస్‌టుడే: మెట్‌పల్లి సామాజిక ఆసుపత్రిలో మంగళవారం ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ప్రసవానికి మెట్‌పల్లి ఆసుపత్రికి రాగా పరీక్షలు నిర్వహించి ముగ్గురు పిల్లలున్నట్టు గుర్తించారు. గైనకాలజిస్ట్ మాధవి, సర్జన్ పెంచలయ్య, అనెస్తేషియా సదామోహన్‌లు శస్త్ర చికిత్స చేసి ముగ్గురు ఆడపిల్లలను బయటకు తీశారు. ఒక పాప 1.6, మరో పాప 1.80, ఇంకో పాప 1.58 కిలోల బరువున్నట్టు పిల్లల వైద్యుడు వెంకటేశ్వర్లు తెలిపారు. తల్లీపిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ అమరేశ్వర్ పేర్కొన్నారు. కవలలు, ముగ్గురు పిల్లలు జన్మించడం ప్రయివేట్ ఆసుపత్రుల్లో జరుగుతుంటాయి. అలాంటిది ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు పిల్లలు జన్మించడం విశేషం. వైద్యులను స్థానికులు అభినందించారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

మంథని, న్యూస్‌టుడే: న్యూఢిల్లీలోని తాల్‌కటోరా ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థులు ప్రతిభ చాటారని కరాటే శిక్షకుడు సమ్మయ్య తెలిపారు. 29 రాష్ట్రాల నుంచి 800 మంది కరాటే క్రీడాకారులు ఈ పోటీలకు హాజరైనట్లు తెలిపారు. 19 ఏళ్ల విభాగం స్పారింగ్‌లో నాగెల్లి రాకేశ్ రజత పతకం సాధించగా 14 ఏళ్ల విభాగంలో ఎండి వాజిద్‌పాషా, మంద విష్ణుయ్, పంతంగి గేయశ్రీరాంలు రజత పతకాలు సాధించారన్నారు. వీరిని జాతీయ కరాటే అసోషియేషన్ కార్యదర్శి భరత్‌శర్మ, షిటోరియా షికాకాం తెలంగాణ అధ్యక్షుడు పాపయ్య అభినందించారని సమ్మయ్య పేర్కొన్నాడు.



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేది: *11 సెప్టెంబరు*

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేది: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేది: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: ***29 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ **చివరి తేది:** ***2 సెప్టెంబరు***

★ **వెబ్‌సైట్: www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ (గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేది: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేది: 5 నవంబరు

★ చివరి తేది: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేది: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. $465.84 + 764.86 - 211.99 = ?$

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of $149.9 + 149.9 = ?$

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. $A \le R \le N = G \ge T > S$

Conclusions

I. $A < S$: Not True

II. $A = S$: Not True

(2-3):

$C > R \le E = T$

$R < Y; U \ge E$

$C > R < Y$

$Y > R \le E \le U$

$C > R \le E = T \le U$

2. Conclusions

I. $C > Y$: Not True

II. $U \ge Y$: Not True

3. Conclusions

I. $U \ge R$: True

II. $T \le U$: True

(4 – 5):

$P \ge R = B \le S$

$C \le B > Z$

$P \ge R = B > Z$

$Z < R = B \le S$

$C \le B \le S$

4. Conclusions

I. $Z = P$: Not True

II. $S \le Z$: Not True

5. Conclusions

I. $C < S$: Not True II. $C = S$: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left ↑Q ↑R ↑T ↑X ↑U ↑P ↑W ↑V ↑S Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.


(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!



ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న





'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట



షష్ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినా భావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?






బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16



లక్ష్మీదేవిపల్లెలో ఉట్టికొడుతున్న యువకులు

దుబ్బరాజన్నలో ఘనంగా గోపాల కాలువలు

సారంగాపూర్, న్యూస్‌టుడే: సారంగాపూర్ మండలం పెంబట్ల, కోనాపూర్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుబ్బరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గోపాల కాలువల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంబట్ల, కోనాపూర్ గ్రామాలకు చెందిన యువకులు వేడుకల్లో పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కోనాపూర్‌కు చెందిన యువకులు ఉట్టిని పగులకొట్టారు. కార్యక్రమంలో ఈవో కాంతారెడ్డి, ఆలయ ట్రస్టీ సభ్యుడు పొరండ్ల శంకరయ్య, సర్పంచులు తోడేటి శేఖర్, గుర్నాథం లక్ష్మీ, ఎంపీటీసీ సభ్యుడు కొలపాక లక్ష్మీరాజం, మాజీ సర్పంచులు కోల శ్రీనివాస్, పాంపర్థి లింగన్న, చిట్నేని రవీందర్‌రావు, ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లెలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.

వేములవాడ రాజన్న ఆదాయం రూ.29.97 లక్షలు

వేములవాడ, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆదాయం సోమవారం ఒక్కరోజు రూ.29.97 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ తెలిపారు. శ్రావణమాసం నాల్గవ సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. కోడె మొక్కుల ద్వారా రూ.10.67, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.6.73 లక్షలు సమకూరినట్లు పేర్కొన్నారు. మిగితాది వివిధ విభాగాల నుంచి వచ్చినట్లు ఆయన వివరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యాసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యావర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్వ్యావర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి **ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee — ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

maa — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO — ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

రైతేరాజు



బెట్టలో మొక్కజొన్న సంరక్షణ



ఎండిపోతున్న మొక్కజొన్న

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-'కె' గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి. **– న్యూస్‌టుడే, శివ్వంపేట**

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.





పెద్దపల్లిలో ప్రశంస పత్రం అందుకుంటున్న ఆర్డీవో అశోక్‌కుమార్,ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ తిరుపతిరావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్‌రావు,మత్స్య శాఖ జిల్లా అధికారి మల్లేశం,పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రాజన్న, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ,శిశు,మహిళ, సంక్షేమ శాఖ జిల్లా అధికారి పద్మావతి, జిల్లా ప్రణాళిక అధికారి రవీందర్, గనుల, భూగర్భ శాఖ జిల్లా అధికారి బాలదాసు



జిల్లా పంచాయతీ అధికారి సుదర్శన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున, కలెక్టరేట్ అధికారి ప్రకాశ్, పెద్దపల్లి కమిషనర్ సత్యనారాయణ, పెద్దపల్లి తహసీల్దార్ అనుపమరావు, పెద్దపల్లి ఎస్సై జగదీష్, టాస్క్‌ఫోర్స్ ఎస్సై సంజీవ్, మంథని సహకార సంఘం చైర్మెన్ అనంతరెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి సువర్ణ, నందిమేడారం సహకార సంఘం చైర్మెన్ నర్సింగరావు, మూల విజయరెడ్డి,



పోలీస్ కమిషనరేట్‌లో సీపీ దుగ్గల్ నుంచి ప్రశంసపత్రం అందుకుంటున్న(కుడి నుంచి ఎడమకు) ఏఆర్ అడిషనల్ డీపీసీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ చెన్నయ్య, సీఐలు విజయసారథి, కృష్ణ, దేవారెడ్డి, వాసుదేవరావు, వెంకటేశ్వర్లు, మహేశ్, నటేశ్



ప్రశంస పత్రాలు అందుకుంటున్న ఎస్ఐలు (కుడి నుంచి ఎడమకు) అశోక్, జీవన్, శ్రీనివాస్, సమ్మయ్య, మహేందర్, శ్రీనివాస్, రమేశ్‌బాబు, రాజ్‌కుమార్, బాబురావు, హరిబాబు, రాజేంద్రప్రసాద్



తెలంగాణ పాటకు విదార్థినుల ప్రదర్శన



ఆకట్టుకున్న బాలికల నృత్యం

అలరించిన విద్యార్థుల నృత్యాలు

గోదావరిఖని, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖనిలో నిర్వహించిన వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. స్థానిక పోలీసు కమిషనరేట్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జానపద, శాస్త్రీయ నృత్యాలతోపాటు దేశభక్తి గీతాలపై ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. అదే విధంగా సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్జీ-I కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు.



ఖని పోలీసు పరేడ్ మైదానంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన ←





ముత్తారం కస్తూర్బా పాఠశాల బాలికల నృత్యం



ఖనిలో చిన్నారుల నృత్యం